# ఊరూరా

**చెరువుల పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

- జిల్లా కలెక్టర్ అనుదీప్



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 07 (తీన్మార్ న్యూస్):

జూన్ 8వ తేదీ గురువారం నిర్వహించనున్న ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఊరూరా చెరువులు పండుగ కార్యక్రమం నిర్వహణపై ఆయన బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం, మండలం, జిల్లాస్థాయిలో ఊరూరా చెరువు కార్యక్రమాన్ని జరపాలని చెప్పారు. చెరువుకట్టపై కట్టమైసమ్మ పూజలు చేయాలని చెప్పారు. సాయంత్రం 5 గంటలకు చెరువుల పండుగ నిర్వహించాలన్నారు. గ్రామం నుంచి డప్పులు, బోనాలు, బతుకమ్మలు, మత్స్య కారుల వలలతో ఊరేగింపుగా బయలుదేరాలని చెప్పారు. గ్రామంలోని రైతులు, మత్స్య కారులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు చెరువు కట్టకు చేరుకోవాలని, చెరువు గట్టుపై పండుగ వాతావరణం ప్రతిఫలించేలా ముగ్గులు, తోరణాలతో అందంగా అలంకరించాలన్నారు. కట్ట మైసమ్మపూజ, చెరువు నీటికి పూజలు చేయాలని, తదనంతరం సభ, సాంస్కృతిక కార్యక్రమాలు బతుకమ్మ, కోలాటాలు, పాటలు, గోరేటి వెంకన్న రాసిన చెరువోయి.. మా ఊరి చెరువు తదితర చెరువు పాటలు వినిపించాలన్నారు. ఇరిగేషన్ లో వచ్చిన ప్రగతి, తద్వారా పెరిగిన పంటల ఉత్పత్తి వివరాలు, మత్స్య సంపద, భూగర్భ జలాల పెరుగుదల, తదితర వివరాలను తెలియజేస్తూ, ఫ్లెక్సీలు పెట్టాలని, కరపత్రాలు పంచుటతో పాటు చదివి వినిపించాలని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు కలిసి చెరువుకట్ట మీద సహపంక్తి భోజనాలు చేయాలని, భోజనాలు ఏర్పాటులో నాణ్యత పాటించాలని చెప్పారు. ప్రజలు చెరువుల్లోకి వెళ్లకుండా రక్షణ చర్యలు పాటించాలని చెప్పారు.

# ప్రమాదవశాత్తు యువకుడు మృతి

- పాడె మోసి, కన్నీటి పర్యంతమైన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
- కుటుంబాన్ని ఓదార్చి, అండగా ఉంటామని హామీ ఇచ్చిన మంత్రి





నాంచారి మడూరు (తొర్రూరు), జూన్ 07 (తీన్మార్ న్యూస్):

మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం నాంచారి మడూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మూల ఉపాకర్ రెడ్డి కుమారుడు ఉజ్వల్ రెడ్డి అకాల మరణం చెందగా, బుధవారం యువకుడి అంత్యక్రియల్లో పాల్గొని, పాడే మోసి, మనసు ద్రవించింది, కంట నీరు పెట్టిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఆ కుటుంబాన్ని ఓదార్చారు. అలాగే మూల ఉపాకర్ రెడ్డి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపిన మంత్రి, ఆ కుటుంబాన్ని ఓదార్చారు. జరిగిన ఘటన తెలుసుకొని తీవ్ర అవేదన వ్యక్తం చేశారు. ట్రాక్టర్ నడిపిస్తూ, అదుపు తప్పి, ప్రమాదవశాత్తు అదే ట్రాక్టర్ పై నుండి పడి, ఆ ట్రాక్టర్ ఉజ్వల్ రెడ్డి పై నుండి పోవడంతో మరణించాడు. ఈ ఘటన పూర్వాపరాలు తెలుసుకొని తీవ్రంగా విలపించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, ఎదిగిన కొడుకు కళ్ళ ముందే రెప్ప పాటులో జరిగిన ప్రమాదంలో తనువు చాలించడం అత్యంత బాధాకరం. ఇలాంటి కడుపు కోత మరెవ్వరికీ రాకూడదు. ఆ తల్లి తండ్రులకు జరిగిన అన్యాయాన్ని, లోటుని మరెవ్వరూ పూడ్చలేము. వారికి ఆ భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. అన్నారు. వారికి ధైర్యం చెబుతూ, వారి వెంట నడుస్తూ, ఉజ్వల్ పాడే మోసి, ఆ కుటుంబం, నియోజకవర్గ ప్రజల పట్ల తన అపారమైన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ కోటిన్నర ఎకరాల మాగాణ : కేటీఆర్



- రుజువు చేసిన మహానేత కేసీఆర్



ములుగు, జూన్ 07 (తీన్మార్ న్యూస్):

తెలంగాణ కోటిన్నర ఎకరాల మాగాణ అని రుజువు చేసిన మహానాయకుడు కేసీఆర్ అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ములుగులో నిర్వహించిన వాటర్ డే వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం తొమ్మిదేళ్లు నిండిన సందర్భంలో దశాబ్ది సంబురాల్లో భాగంగా సాగునీటి దినోత్సవం జరుపుకుంటున్నాం. ఒకనాడు మహాకవి దాశరథి ఆ నాడు స్వాతంత్యోద్రమ సమయంలో జైలులో పెట్టిన సందర్భంలో బొగ్గుతో నా తెలంగాణ కోటి రతనాల వీణ అని జైలు గోడలపై రాశారు. మన ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టుదలతో నీళ్లు, నిధులు, నియామకాల్లో తెలంగాణకు న్యాయం జరగాలంటే స్వరాష్ట్రం ఏర్పడాలని 14 సంవత్సరాల పాటు పోరాటం చేశారు. ప్రొఫెసర్ జయశంకర్‌లాంటి మేధావుల సహకారం, సారథ్యంలో తెలంగాణ సమాజాన్ని చైతన్యవంతం చేసి ఎత్తిజెండా దించకుండా పోరాటం చేసి ఆ నాడు దాశరథి అన్న నా తెలంగాణ కోటి రతనాల వీణ మాత్రమే కాదు.. కోటిన్నర ఎకరాల మాగాణ అని రుజువు చేసిన మహానాయకుడు కేసీఆర్ అన్నారు. ఎర్రటెండల్లో చెరువులు మత్తళ్లు దుంకుతయని కలలో అనుకున్నామా ముఖ్యమంత్రి సారథ్యంలో ఇవాళ సాగునీటి దినోత్సవ సంబురాలు జరుపుకుంటున్నాం. ఇక్కడికి హెలికాప్టర్‌లో వచ్చిన సమయంలో అంతా చూసుకుంటు వచ్చాం. ఎంతటి అద్భుతమైన దృశ్యం మన కండ్ల ముందటే కనిపిస్తున్నది. ఎక్కడ చూసినా చెరువులు నిండుకుండల్లా నిండుగా కనిపిస్తున్నయ్. మాడుపలిగేలా ఉన్న ఎర్రటి ఎండల్లో చెరువులు మత్తళ్లు దుంకుతయని కలలో కూడా అనుకున్నమా ఆలోచించాలి. ఒకప్పుడు ఎండకాలం వచ్చిందంటే సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు ఊళ్లకు వెళ్లాలంటే భయపడేవారు. ఊరికి వెళ్తే బిందెలు అడ్డం పెడతారో ఎక్కడ బోరింగ్ అడుగుతరో మోటరు అడుగుతరో అటు పైసలు లేక ప్రభుత్వం పట్టించుకోక అదోగతిపాలై ఆ నాడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో, సమైక్య రాష్ట్ర పాలనలో ఎంతో గోస ఉండేదే అందరూ గుర్తు చేసుకోవాలి. ఆ బాధ, ఆ గోస నేడు ఉన్నదా.. ఒకసారి గుండెలమీద చేయివేసుకొని చెప్పాలి అన్నారు. 67 సంవత్సరాలపాటు తెలంగాణ రాక ముందు మనం అధికారం ఇచ్చింది కాంగ్రెస్‌కు కాదా.. దేశాన్ని, రాష్ట్రాన్ని ఏలింది కాంగ్రెస్ పార్టీ కాదా.. మా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో తాగునీరు ఇవ్వక సావగొట్టింది కాంగ్రెస్ కాదా.. సాగునీరు ఇవ్వకుండా సతాయించింది కాంగ్రెస్ కాదా.. ఇవాళ మళ్లీ వాళ్లే ముందటపడి అడ్డంపొడువు మాట్లాడితే నమ్ముదామా.. లేదంటే మన గొంతు తడిపిన కేసీఆర్‌తో గళం కలిపి, భుజం తట్టి కేసీఆర్ మీరుకు ముందుకు నడవండి మీరు బాగుంటేనే పేదవారు బాగుంటారు.. రైతులు బాగుంటరు, వ్యవసాయం బాగుంటది అని చెప్పి వెన్నుతట్టి ప్రోత్సహిద్దామా.. ఆలోచించాలి. సంక్రాంతి గంగిరెద్దులోళ్లు బయలుదేరి వచ్చినట్లు ఎలక్షన్లు రాంగనే బయలుదేరి వచ్చినట్లు కాంగ్రెస్, బీజేపోళ్లు వస్తున్నరు. నోటికి వచ్చినట్లు అడ్డంపొడువు మాట్లాడుతరు. మాటలు ఎన్నైనా చెప్పొచ్చు. పక్కకే ఉన్నది ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. అక్కడ ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం. నేను సూటిగా తెలంగాణ రైతులను అడుగుతున్నా ఆలోచించాలి అని కోరారు.

# జిల్లాలో పలు శంకుస్థాపనలు చేసిన కేటీఆర్

ములుగు, జూన్ 07 (తీన్మార్ న్యూస్):

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రూ.150 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 65 కోట్లతో నిర్మించనున్న సమీకృత కలెక్టరేట్ భవన సముదాయానికి, దాని పక్కనే రూ.38.50 కోట్లతో నిర్మించనున్న జిల్లా పోలీసు కార్యాలయ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ కార్యాలయాల పక్కా భవనాలు, మోడల్ బస్టాండ్ సముదాయానికి, సేవాలాల్ భవనానికి సైతం శంకుస్థాపన చేశారు. అంతే కాకుండ జిల్లా ఎస్పీ కార్యాలయానికి రూ.38.50కోట్లతో శంకుస్థాపన చేశాం. రూ.12కోట్లతో ఐదు మోడల్ పోలీస్‌స్టేషన్లకు శంకుస్థాపన, మరియు జిల్లాలో మోడల్ స్టేషన్‌కు ప్రారంభోత్సవం చేశారు. బస్‌డిపో రూ.10కోట్లతో శంకుస్థాపన చేశారు. రూ.4కోట్లతో సీసీరోడ్లు, మురికి కాలువలు, రూ.కోటితో వైకుంఠధామం, రూ.30లక్షల లైబ్రరి శంకుస్థాపన చేశారు. 116 మంది దళితులకు రూ.2.39కోట్లు, ఎస్టీలకు రూ.1.45కోట్ల బ్యాంకు ద్వారా సబ్సిడీ అందించడం జరిగింది. 3వేల మంది యాదవులకు రూ.1.87లక్షల సబ్సిడీతో గొర్రెల పంపిణీ ప్రారంభించుకున్నాం. 33 మంది ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు ఇవ్వబోతున్నాం. 37 కుటుంబాలకు ఇంటి పట్టాలు, నాలుగు ఫిషరీ సొసైటీలకు రిజిస్ట్రేషన్ పట్టాలు, 1181 మహిళా సంఘాలకు రూ.110కోట్ల విలువైన చెక్కులు, మూడు ట్రాక్టర్లను పంపిణీ చేశారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ములుగు జిల్లాలోనే 17వేల ఎకరాలకు పోడు భూముల పట్టాలు అందజేయనున్నారు. అనంతరం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సాగునీటి దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తొమ్మిదేళ్లు నిండిన సందర్భంలో దశాబ్ది సంబురాల్లో భాగంగా సాగునీటి దినోత్సవం జరుపుకుంటున్నాం. ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టుదలతో నీళ్లు, నిధులు, నియామకాల్లో తెలంగాణకు న్యాయం జరగాలంటే స్వరాష్ట్రం ఏర్పడాలని 14 సంవత్సరాల పాటు పోరాటం చేశారు. 67 సంవత్సరాలపాటు తెలంగాణ రాక ముందు మనం అధికారం ఇచ్చింది కాంగ్రెస్‌కు కాదా.. దేశాన్ని, రాష్ట్రాన్ని ఏలింది కాంగ్రెస్ పార్టీ కాదా? మా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో తాగునీరు ఇవ్వక సావగొట్టింది కాంగ్రెస్ కాదా.. సాగునీరు ఇవ్వకుండా సతాయించింది కాంగ్రెస్ కాదా.. ఇవాళ మళ్లీ వాళ్లే ముందటపడి అడ్డంపొడువు మాట్లాడితే నమ్ముదామా.. లేదంటే మన గొంతు తడిపిన కేసీఆర్‌తో గళం కలిపి, భుజం తట్టి కేసీఆర్ మీరుకు ముందుకు నడవండి. మీరు బాగుంటేనే పేదవారు బాగుంటారు.. రైతులు బాగుంటరు, వ్యవసాయం బాగుంటది అని చెప్పి వెన్నుతట్టి ప్రోత్సహిద్దామా.. ఆలోచించాలి. సంక్రాంతి గంగిరెద్దులోళ్లు బయలుదేరి వచ్చినట్లు ఎలక్షన్లు రాంగనే బయలుదేరి వచ్చినట్లు కాంగ్రెస్, జేపోళ్లు వస్తున్నరు. నోటికి వచ్చినట్లు అడ్డంపొడువు మాట్లాడుతరు. మాటలు ఎన్నైనా చెప్పొచ్చు. పక్కకే ఉన్నది ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. అక్కడ ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం. నేను సూటిగా తెలంగాణ రైతులను ఆలోచించాలి' కోరుతున్న. రాష్ట్ర గిరిజన, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ములుగు ప్రాంతంలో 100 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు



చేపట్టామని, సమ్మక్క సారలమ్మ జాతర్లను రాష్ట్ర పండుగగా గుర్తించి, 4 సార్లు నాలుగు సార్లు జరిగిన జాతరకు 400 కోట్లు ఖర్చు చేసి ఘనంగా నిర్వహించామని అన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం 334 ఎకరాల భూ బదలాయింపు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం గిరిజన విశ్వవిద్యాలయ ఏర్పాటు చేయడం లేదని, సమ్మక్క జాతరను జాతీయ పండుగ చేయాలనే డిమాండ్ సైతం పక్కకు పెట్టిందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ హయంలో మాత్రమే ములుగు అభివృద్ధి జరిగిందని, ప్రతి తండాకు పైప్లైన్ ద్వారా ఇంటింటికి నల్ల అందిస్తున్నామని, 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా రైతులకు చేస్తున్నామని తెలిపారు. గతంలో అందించే 200 పెన్షన్ను కెసిఆర్ రెండు వేలకు పెంచారని, జిల్లా కేంద్రంలో ఆసుపత్రి నిర్మించుకున్నామని వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నామని, మన పక్కనే ఉన్న మహారాష్ట్ర చత్తీస్గడ్ రాష్ట్రాలలో నీటి కరెంట్ కష్టాలు ఉన్నప్పటికీ మన దగ్గర సమృద్ధిగా త్రాగునీరు సాగునీరు అందిస్తూ నిరంతరాయ విద్యుత్ సరఫరా చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు. అనంతరం రామప్ప దేవాలయంలోని శిల్ప సంపదను పరిశీలించిన మంత్రి కేటీఆర్ రుద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామప్ప చెరువు కట్ట వద్ద ఏర్పాటుచేసిన సాగునీటి దినోత్సవ వేడుకలలో మంత్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హోం శాఖ మంత్రివర్యులు మహమ్మద్ అలీ, శాసనమండలి సభ్యులు రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాసరెడ్డి , వాటర్ కమిషన్ చైర్మన్ వి ప్రకాష్ రెడ్డి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ జగదీష్ మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, దనసరి అనసూయ సీతక్క, శాసనసభ సభ్యులు, జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య, గౌష్ ఆలం, ఎస్పీ, బడే నాగజ్యోతి, వైస్ చైర్ పర్సన్, జిల్లా పరిషత్,వి. ప్రకాష్ రావు, చైర్మన్, తెలంగాణ నీటి వనరుల అభివృద్ధి సంస్థ, వై సతీష్ రెడ్డి, చైర్మన్, టిఎస్ రెడీకో వాసుదేవా రెడ్డి, చైర్మన్, తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ, పోరిక గోవిందు నాయక్ జిల్లా గ్రంథాలయ సంస్థ, గండ్రకోట శ్రీదేవి ఎంపీపీ, సకినాల భవాని జడ్పిటిసి, గొర్రె సమ్మయ్య, మావురపు తిరుపతి రెడ్డి, ఇండ్ల సుజాత, బండారి నిర్మల, ములుగు సర్పంచ్,అక్కల రగోతం సర్పంచ్, బండారుపల్లి,ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల, బి. విజయ్ భాస్కర్ రావు, చీఫ్ ఇంజనీర్ ఇరిగేషన్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం



మక్తల్, జూన్ 07 (తీన్మార్ న్యూస్):

మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సాగునీటి రంగంలో గణనీయంగా మార్పులు వచ్చాయని రైతును రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం రాజీవ్ బీమా ప్రాజెక్ట్ స్టేజి 2 పంపింగ్ స్టేషన్ ఖానాపూర్ గ్రామం వద్ద తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సాగునీటి ఉత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ గత తొమ్మిది సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని రైతును రాజు చేయడమే ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ధ్యేయమని అన్నారు. రాజీవ్ బీమా ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గం లోని అన్ని గ్రామాలకు నిరంధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అలాగే రాజీవ్ భీమా రెండవ దశ పంపింగ్ స్టేషన్ పనులు అయ్యాక నీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలలో తెలంగాణ అనేక రంగాలలో అభివృద్ధి సాధించిందని ఇది గుర్తు చేయడానికి దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మనకు నీరు పుష్కలంగా ఉన్నందున పంటలు పండించి అభివృద్ధి సాధిద్దామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సర్కిల్ ఎస్ ఈ శివ ధర్మ తేజ, ఈ ఈ సుహాజీవ్ ప్రసాద్, ఏ ఈ అబ్దుల్ రహీం మక్తల్ ఆత్మకూర్ అమరచింత ఎంపీపీలు జడ్పీటీసీలు ఇరిగేషన్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో జర్నలిస్టులందరికీ దశాబ్ది ఉత్సవాల్లోనే ఇంటి స్థలాలు అందించాలి

- జిల్లా కలెక్టర్ ను ఆదేశించిన మంత్రి కేటీఆర్
- కృతజ్ఞతలు తెలిపిన జిల్లా జర్నలిస్టులు



ములుగు, జూన్ 07 (తీన్మార్ న్యూస్):


ములుగు జిల్లా జర్నలిస్టులందరికీ దశాబ్ది ఉత్సవాల్లోనే ఇంటి స్థలాలు అందించాలని ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ను ఆదేశించారు.జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి కేటీఆర్ ను ములుగు జిల్లాలో ఉన్న జర్నలిస్టులకు ఇంటిస్థలాలు ఇప్పించాలని మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా జర్నలిస్టు సంఘాల నేతలు పిట్టల మధుసూదన్, ఎండి షఫీ అహ్మద్ ల ఆధ్వర్యంలో బుదవారం మంత్రి కేటీఆర్ కు వినతి పత్రం అందించారు. స్పందించిన మంత్రి కేటీఆర్ ఈ దశాబ్ది ఉత్సవాల్లోనే జిల్లా కేంద్రంలో ఉన్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టర్ ను ఆదేశించారు. ఈ దశాబ్ది ఉత్సవాల్లోనే జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేలా బాధ్యత తీసుకోవాలని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ తెలియజేస్తూ మీ చేతుల మీదుగా జర్నలిస్టు మిత్రులకు అందించాలని కేటీఆర్ కోరారు. దశాబ్ది ఉత్సవాల్లోనే జర్నలిస్టులకు అందరికీ ఇళ్ల స్థలాలు వచ్చేలా కృషి చేసిన మంత్రి కేటీఆర్,ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ కలెక్టర్ కృష్ణ ఆదిత్య కి ములుగు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గండ్ర కోట విష్ణు, జంగిల్ కోటేశ్వరరావు, గాదం దేవేందర్,బి శ్రీధర్ రావు, దూడబోయిన రాకేష్, చుంచు రవి, తిరుమల్ రెడ్డి, సతీష్, రామ్మూర్తి, రాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో బడిబాట

- సీమంతం, నామకరణం, అక్షరాభ్యాసం
- సర్పంచ్ జూదం వెంకటేష్

పెబ్బేరు, జూన్ 07(తీన్మార్ న్యూస్):

పెబ్బేరు మండలం పరిధిలోని కొత్త సూగూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ జూదం వెంకటేష్ అధ్వర్యంలో బడిబాట సీమంతం, నామకరణం, అక్షర అభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జూదం వెంకటేష్ మాట్లాడుతూ 28నెలలు నిండిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రానికి పంపించండి వారికి ప్రతి రోజు పౌష్ఠిక ఆహారం వారి ఎదుగుదల మరియు జ్ఞాపక శక్తి ఎదుగుదల వ్యాయామాలు నేర్పిస్తారు. గర్భిణులు బాలింతలు ప్రతి ఒక్కరూ తెలంగాణ ప్రభుత్వం పిండం ఎదుగులకు అందించే పౌష్ఠిక ఆహారం క్రమం తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ స్వరూపరాణి, రజిత, జూదం మధవి, కృష్ణమ్మ, సునీత, జయ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి

- సిపిఐ ప్రజా గర్జన గోడపత్రిక ఆవిష్కరణ
- సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య




**వలిగొండ, జూన్ 07(తీన్మార్ న్యూస్):**

జూన్ 11న చలో కొత్తగూడెం సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించి వారు మాట్లాడుతూ ఎన్నికల హామీలను తుంగలో తొక్కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పాలన కొనసాగిస్తూ సామాన్యుల నడ్డి విరుస్తుందని వారు విమర్శించారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా 4.5 లక్షల గిరిజన రైతులకు 11.5 లక్షల ఎకరాలకు పట్టాలు ఇవ్వాలని వారన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గిరిజన గూడాలను రెవిన్యూ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దాలని వారన్నారు. నిరుద్యోగ సమస్యలు తీర్చడానికి ఉద్యోగ కల్పన దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగాలని లేనిపక్షంలో నిరుద్యోగ తిరుగుబాటు తప్పదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా మండలంలోని అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూములు అందించాలని స్థలం ఉన్న వారికి మూడు లక్షల రూపాయల సహాయాన్ని ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ సిపిఐ పట్టణ కార్యదర్శి బలికే మొగులయ్య, సహాయ కార్యదర్శి ల్యాబ్ లక్ష్మణ్ నారాయణ, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, శంకర్, ఆంజనేయులు, మత్స్యగిరి, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలి

- బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్



**భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 07(తీన్మార్ న్యూస్):**

భువనగిరి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ లేక విద్యార్థులు దూర ప్రాంతాలకు పోవాల్సి వస్తుంది ఎటుచూసిన 50 కి మీ దూరంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఉండడం వల్ల అంత దూరం పోవాలంటే సరైన వసతులు లేక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. తెలంగాణలో అన్ని జిల్లా కేంద్రాలలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఉన్నాయి ఒక్క యాదాద్రి జిల్లాలో లేకపోవడం సిగ్గుచేటు ఈ ప్రభుత్వానికి హామీలు ఇయ్యడమే గాని అమలు చేయడానికి చేతకాదు ఈ జిల్లా అధికార పార్టీ నాయకులకు భూకబ్జాలు, సెటిల్మెంట్లు, అవినీతి మీదనే ఫోకస్ విద్యార్థుల సమస్యలు అంటే దున్నపోతు మీద వర్షం కురిసినట్టుగా ఉంది ఈ అధికార పార్టీ నాయకులకు ఓట్లు కావాలి కానీ అభివృద్ధి అడగొద్దు అన్నట్లుగా ఉంది ఈ జిల్లా బిఆర్ఎస్ నాయకులకు తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు అవుతున్న ఈ జిల్లా అభివృద్ధిలో మాత్రం శూన్యంగానే ఉన్నది ఈ జిల్లాలో ఇంజనీరింగ్, బిఈడి, డిగ్రీ, ఇంటర్ పైబడిన చదువులు ఏవి ప్రభుత్వ కాలేజీలు లేకపోవడం దురదృష్టకరం ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సంవత్సరం నుండి డిగ్రీ కాలేజ్ ను ప్రారంభించాలి. లేనియెడల ఎమ్మెల్యే, మంత్రి, కలెక్టర్ ఆఫీస్ లను వెలాది మంది విద్యార్థులతో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బట్టు రామ చంద్రయ్య, వనగంటి వెంకటేష్, నరసింహారెడ్డి, మల్లేష్, శ్రీకాంత్, హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి

**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూన్ 07(తీన్మార్ న్యూస్):**

జిల్లా కేంద్రంలో స్థానిక సుందరయ్య భవన్లో భారత విద్యార్థి పరిషత్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు నూతన విద్యా విధానం ప్రత్యామ్నాయ విధానాలు అనే అంశంపై ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి. క్లాసులు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే విధంగా ఉందని ఆ విద్యారంగం అమలులో కి వస్తే పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులకు దూరం అయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆయన మాట్లాడుతూ అన్నారు. ఈ దేశంలో నూతన విద్యా విధానానికి ప్రత్యన్మయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిన విద్యార్థి సంఘం ఉందంటే అది ఎస్ఎఫ్ఐ మాత్రమే అని తెలియజేశారు. విద్యార్థుల్లోకి నూతన విద్యా విధానానికి తయారుచేసిన ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యా విధానాన్ని తిప్పికొట్టే వరకు పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్, శ్రీకాంత్ వర్మ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరభద్రం, మిస్రీన్ సుల్తానా ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి.ప్రవీణ్, రాష్ట్ర కమిటీ సభ్యులు పర్వీన్, ప్రశాంత్, రవి, నాయకులు రాగిణి, సుమలత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.




# కేసీఆర్ నాయకత్వాన బ్రహ్మాండంగా అభివృద్ధి





- ప్రజలందరూ కేసీఆర్ వెంట నిలబడాలి
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్, జూన్ 07 (తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా నేడు తెలంగాణ సాగునీటి దినోత్సవం కార్యక్రమం ఆటోనగర్ లక్ష్మిగార్డెన్స్ లో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరవగ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, ఆర్డీవో మహేందర్, కార్పొరేటర్లు కావటి కవిత రాజు యాదవ్,దిడ్డి కుమారస్వామి, భోగి సువర్ణ సురేష్,సురేష్ జోషి, మాజీ కార్పొరేటర్ యేలుగం సత్యనారాయణ, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాకముందు పరిస్థితి ఎట్లా ఉంది నేడు ఎట్లా ఉంది అని మన కళ్ళముందు కనపడుతుంది. నాడు నీటి కోసం గోసలు పడ్డాం పంటలకు నీరు లేక ఒక్క పంట పండించడానికి రైతు అల్లాడి పోయేవారు కానీ నేడు ఎంత గొప్పగా నీరు అందుతున్నది అనేది మనకందరికీ తెలుసు, తూర్పు నియోజకవర్గంలో 575కోట్లతో ఇంటింటికి నల్లా ఇవ్వడం జరిగింది. సాగునీటి ద్వారా 10కోట్లతో వడ్డేపల్లి, కొత్తపేట, గుండు చెరువు, ఉర్సు, బెస్తం చెరువులు అభివృద్ధి చేసాం, మరికొన్ని చేస్తున్నాం. చెరువుల పునరుద్ధరణ జరిగితే అన్ని కాలాలలో నీళ్లు సమృద్ధిగా ప్రజలకు అందుతాయి అనే గొప్ప ఆలోచనతో మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని చేపట్టి నేడు ఆ ఫలితాలను పొందుతున్నాం. మనిషిని నిత్యం అన్నం లేకపోయినా ఉంటాడేమో కానీ నీరు లేకుండా ఉండలేరన్నారు. కేసీఆర్ రాబోయే రోజుల్లో నీటి అవసరాన్ని బట్టి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి తెలంగాణలో మూడు పంటలకు నీరు అందించి తెలంగాణను అన్నపూర్ణగా మార్చారన్నారు. ఎస్సారెస్పీలో వచ్చే నీటిని గతంలో నియోజకవర్గానికి త్రాగునీరుగా వాడుకునే వారు నేడు త్రాగు నీరు సమస్య తీరింది నేడు అదే ఎస్సారెస్పీ నీటిని సాగు నేరుగా వాడుకుంటున్నాం బ్రహ్మాండంగా పంటలు పండిస్తున్నాం ్న్నారు. చెరువుల పునరుద్ధరణ, మంచి నీరు అందించడం అనేది కేసీఆర్ నాయకత్వానా సాధ్యమైంది తప్ప గతపాలకులకు చేతకాలేదన్నారు. గతంలో మనకు మూడు రోజులు ఒకసారి నీళ్లు వచ్చేవి నేడు ఆ దుస్థితి లేదు, మిషన్ భగీరద ద్వారా రూపాయి నల్లా ఇచ్చిన చరిత్ర కేవలం కేసీఆర్ ది, తెలంగాణ ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కేసీఆర్ నాయకత్వన నడుస్తున్నాం, తెలంగాణ ప్రభుత్వం మత్స కారులకు చేప పిల్లలను అందిస్తున్నారు. చెరువు మీద ఆధారపడిన ప్రతి ఒక్కరికి కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం బాసటగా నిలుస్తుంది, కాంగ్రెస్ ప్రభుత్వంలో చిన్న వడ్డే పల్లి చెరువును,కొత్త చెరువును కబ్జా చేశారు. కేసీఆర్ అన్ని రకాలుగా సబ్బండవర్గాలను ఆదుకుంటున్నారు. సంక్షేమంలో ఆసరా, కేసీఆర్ కిట్, చేప పిల్లలు, గోర్లు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి ప్రజలను కడుపులో పెట్టుకొని చూస్కుంటున్న మహా నాయకుడు కేసీఆర్, తిన్న రేవును తలవాలంటరు కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలు యాదిపెట్టుకొని కేసీఆర్ వెంట నిలబడాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు అతి త్వరలో డబల్ బెడ్ రూమ్ అందిస్తాం, దళిత బంధు 1100వందల మంది ఇస్తాం, గృహాలక్ష్మి పథకం ద్వారా నిరుపేద ప్రజలకు 3లక్షల రూపాయలు అందించబోతున్నాం, పేద ప్రజలకు ఎం కావాలో కేసీఆర్ తెలుసు, తెలంగాణ ప్రభుత్వం,కేసీఆర్ గారిని ఎవ్వరు మరవద్దు ఆయన వెంట నిలబడి చేసిన ప్రగతిని సంక్షేమాన్ని వివరించాలి.

# భూమి పంచాయతీలో గొడ్డన్లతో దాడి చేసుకున్న అన్నదమ్ములు





**అడ్డగూడూరు, జూన్ 07(తీన్మార్ న్యూస్):**

అడ్డగూడూరు మండలంలోని మానాయికుంట గ్రామానికి చెందిన మార్త బుచ్చయ్య కుమారులు ఇద్దరు మార్త వీరయ్య, మార్త సైదులు ఇద్దరూ గత కొంతకాలంగా భూమి పంచాయతీ జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. ఈరోజు పెద్దమనుషుల సమక్షంలో సమస్య పరిష్కరించుకునేది ఉండెను. ఈరోజు ఉదయం పెద్దకొడుకు మార్త వీరయ్య వ్యవసాయ క్షేత్రంలో అచ్చు తోలుతుండగా పెద్దమనుషుల సమక్షంలో ఈరోజు మాట్లాడుకునేది ఉండను కదా తదుపరి చెలుక సేద్యం చేసుకుందువని తమ్ముడు మార్త సైదులు ఆపడానికి ప్రయత్నించాడని తెలిసింది. దీంతో ఒకరికొకరు గొడవ పెద్దదయింది. ఇరువురు గొడ్డలితో దాడి చేసుకోగా మార్త వీరయ్య, సైదులు తోపాటు వారి కుమారుల ఇద్దరికీ కూడా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం 108 అంబులెన్స్ కూడా వచ్చింది. తదుపరి సమాచారం తెలియాల్సి ఉంది. ఒకరికి మణికట్టు అరచేతి భాగం తెగిపడింది.

# మేమెంతో మాకంత

- ప్రతి ఒక్క దళితునికి దళిత బంధు అందజేయాలి
- ఇంటి నిర్మాణానికి మూడు లక్షల నుండి 10 లక్షలు పెంచాలి
- ఈనెల 30న జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలి
- ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూన్ 07(తీన్మార్ న్యూస్):**

సీఎం కేసీఆర్ ప్రతి దళితునికి దళిత బంధు అందజేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న 13 అసెంబ్లీ స్థానాలు రెండు పార్లమెంట్ స్థానాలకు మాదిగలకు కేటాయించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి మూడు లక్షలు కేటాయించడం సరికాదని 10 లక్షలు పెంచాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉంటానని, ఎన్నికల్లో హామీ ఇచ్చి ఆ తర్వాత విస్మరించిందని ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేయాలని లేని పక్షంలో గ్రామాల్లో తిరగనియ్యమని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు పథకంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని వెంటనే సీఎం కేసీఆర్ దళిత బంధు అక్రమాల కారకులను శిక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 30న హైదరాబాదులోని ఇందిరా పార్క్ లో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పల్లెటి లక్ష్మణ్ మాదిగ, పాల్వాయి పరశురాం మాదిగ, బొజ్జ పరశురాం మాదిగ, కనుక జానయ్య మాదిగ, ఏర్పుల సాయి, మాదిగ, ఠాగూర్ మాదిగ పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**వలిగొండ, జూన్ 07(తీన్మార్ న్యూస్):**

వలిగొండ మండలం, దాసిరెడ్డిగూడెం గ్రామంలో పాలోజు పెద్ద బ్రహ్మచారి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగిందగా వారి కుటుంబానికి గ్రామ సర్పంచ్ కొమ్మిరెల్లి సరితా సంజీవరెడ్డి 100 కేజీల బియ్యం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల తరుపున రూ.5000/- రూపాయిలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దంతూరి నరేష్ కుమార్, అప్పిడి వెంకట్ రెడ్డి, రావుల మల్లారెడ్డి, రాపోలు విష్ణువర్ధన్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులతో కూడిన వర్షానికి 5 ఇండ్లు ధ్వంసం





**వలిగొండ, జూన్ 07(తీన్మార్ న్యూస్):**

వలిగొండ మండలంలోని రెడ్లరేపాకాలో బుధవారం ఈదురు గాలులతో కూడిన వర్షానికి కొమ్ము గంగయ్య, కందుల నర్సింహా, గాడిపెల్లి కృష్ణ 4 గురి ఇండ్లపై కప్పు రేకులు కూలిపోయాయి. రావిడి మల్లారెడ్డి ఇల్లు పాక్షికంగా దెబ్బ తిన్నది. భారీ వృక్షం కూలి నల్ల ఉపేందర్, బాలయ్య చెందిన వరికోత మిషన్ ధ్వంసం అయ్యాయి. ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు సుమారుగా 40 నుండి 50 వరకు నేలకొరిగి గ్రామమంతా అంధకారంలో మునిగిపోయింది.

## ముండ్లడిన్న లో టిబి సర్వేలు

- టిబి సూపర్ వైజర్ జయప్రకాష్





**రాజోలి, జూన్ 07(తీన్మార్ న్యూస్):**

మండల పరిధిలోని ముండ్లదిన్నే గ్రామం లో టిబి సర్వేలు చేశామని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాష్ తెలిపారు. గత రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం ఆయాసం, గళ్ళ పడటం, బరువు తగ్గడం తదితర లక్షణాలు ఉన్న వారిని గుర్తించడానికి ఇంటింటికీ తిరిగి టిబి సర్వేలు చేయటం జరిగిందని ఆయన మాట్లాడుతూ తెలిపారు. క్షయ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించామని ఆయన అన్నారు. టిబి లక్షణాలు ఉన్న వారు వైద్యులను సంప్రదించి చికిత్స చయించుకోవాలి అని ఆయన అన్నారు. గళ్ళ పరీక్ష, ఎక్స్ రే పరీక్షలు లాబ్ టెక్నీషియన్ చేస్తారని ఆయన అన్నారు. టిబి వచ్చినంత మాత్రాన భయపడవలసిన అవసరం లేదని టిబి మందులను వాడితే సరిపోతుంది అని ఆయన అన్నారు. టిబి రోగులకు 6నెలల వరకు టిబి మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ జయప్రకాష్, గురుబసయ్యా, ఆశా వర్కర్లు సాందేవి, పద్మ, ఉస్సైన్ తదితరులు పాల్గొన్నారు.

## క్లాత్ బ్యాగుల అందజేత

**రాజాపేట, జూన్ 07(తీన్మార్ న్యూస్):**

మండలంలోని పాము కుంటలో సురభి గోశాల హనుమాన్ ఆలయ ఆధ్వర్యంలో క్లాత్ బ్యాగులను విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుడు బంగారు రెడ్డి దంపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వాడకం నిషేధమే లక్ష్యంగా గోశాల ముందుకు సాగుతుందని గోశాల నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోశాల నిర్వాహకులు ఎడ్ల స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# రైతుల కోసం పనిచేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్

వ్యవసాయం దేశానికి వెన్నెముక అన్న వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. భారతదేశం వ్యవసాయాధారిత దేశమైనప్పటికీ, భారతదేశంలో రైతులకు తరచుగా అన్యాయం జరుగుతోంది. ఈ అన్యాయాన్ని ఛేదించేందుకు అనేక రైతు సంఘాలు, అనేక పార్టీలు అహోరాత్రులు శ్రమించినా ఇప్పటి వరకు ఏ రైతులకు న్యాయం జరగలేదు. కానీ తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితికి ఆల్ టైమ్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కష్టపడి తనకు న్యాయం చేసి భారతదేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు మహారాష్ట్రలో అమలైతే మహారాష్ట్ర రైతాంగం ఆనందంగా ఉంటుందన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వానికి అది సాధ్యం కాదు కాబట్టి బాలి రాష్ట్రాన్ని తీసుకురావడానికి భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్ధమయ్యారు. తెలంగాణ రాష్ట్రం వంటి ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొంటున్న రైతులకు ఆర్థిక చేయూతనిచ్చేలా సబ్సిడీ పథకాలు అమలు చేస్తేనే రాష్ట్రంలోని రైతులు అభివృద్ధి చెంది వ్యవసాయ వ్యాపారం అభివృద్ధి చెంది మహారాష్ట్ర రాష్ట్రం సుజలం సుఫలం అవుతుందనడంలో సందేహం లేదు. మహారాష్ట్రలో రైతులకు 8 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. దీనిని నియంత్రించకపోవడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఒక్కోసారి మోటారు కాలిపోవడం, పైప్‌లైన్ పగిలిపోవడం, ఒక్కోసారి విద్యుత్ షాక్‌కు గురై రైతు మృత్యువాత పడుతున్నాడు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు యోజన కింద సీజన్ ప్రారంభం కాకముందే రైతులకు ఎకరాకు ఏడాదికి రూ. 10 వేలు సాయంగా అందజేస్తోంది.రైతులు, కార్మికులను కేంద్రంగా భావించి పార్టీని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. సుజలాం సుఫలం అంటే అన్ని చోట్లా పచ్చగా ఉండేలా మొక్కలు నాటే కార్యక్రమాలను అమలు చేస్తూ రాష్ట్రంలో హరితహారం పథకాన్ని ప్రారంభించారు. ధన్‌గర్, యాదవ్, గొల్ల సమాజం వారి కుటుంబాలకు జీవనోపాధిని అందించడానికి మరియు సాంప్రదాయ వ్యాపారం బాగా నడవడానికి మేకల పంపిణీ పథకం అమలు చేయబడింది. తెలంగాణలో ఆయన హయాంలో వైద్యం, విద్య, 24 గంటల కరెంటు, పరిశ్రమలు, వ్యవసాయం తదితర రంగాలకు చేసిన కృషిని సరిహద్దు ప్రాంతాల్లోని పల్లెలు మెచ్చుకుంటున్నాయి. రైతు చనిపోతే లేదా ఆత్మహత్య చేసుకున్నట్లయితే, రైతు బంధు యోజన పేరుతో ప్రభుత్వం 8 నుండి 15 రోజులలోపు అతని ఇంటికి ఐదు లక్షల రూపాయలను పంపుతుంది. దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దళిత సోదరులు పథకాలు అమలు చేస్తున్నారు. వయోభారంతో కంటి చూపు మందగించిన వారి కోసం ప్రభుత్వం కంటి వెలుగు అంటే కంటి చూపు అనే ఉచిత పథకాన్ని అమలు చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంటు, వ్యవసాయానికి సమృద్ధిగా నీరు, నిరుద్యోగులకు ఉపాధి, రైతులకు పథకాలు, దళితులకు పథకాలు, పేదలకు పథకాలు, ఇళు లేని వారికి పథకాలు, రాష్ట్రం లేదా ఇంత అభివృద్ధి దృక్పథంతో సత్తా చాటిన రాష్ట్రం.. అభివృద్ధి చేసి చూపించాలనే దృక్పథం ఉన్న నాయకుడు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్. వ్యవసాయానికి పారిశ్రామిక హోదా లభించే వరకు దేశం పేరుకు మాత్రమే వ్యవసాయాధారంగా ఉంటుందని, వ్యవసాయానికి పారిశ్రామిక హోదా వస్తేనే ఆదాయం, ఉత్పత్తి పెరుగుతాయని బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పారు. సంప్రదాయ వ్యవసాయాన్ని వదిలి ఆధునిక వ్యవసాయం ఎలా చేయవచ్చో ప్రతి రాష్ట్ర ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలి. చాలా మంది రైతు తండ్రులు కూడా రైతు అల్లుడుని కోరుకోరు ఎందుకంటే వారు పడిన కష్టాన్ని నా అల్లుడు భరించకూడదనే భావన కూడా ఉంది. భారతదేశం వంటి వ్యవసాయాధారిత దేశంలో రైతుల దుస్థితి తరచుగా తలెత్తడం దురదృష్టకరం. మనమే రైతులం కాకపోయినా, మనం ఖచ్చితంగా రైతుల కుమారులం అనే విషయాన్ని భారతదేశంలో ఎవరూ మరచిపోకూడదు. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తామని హామీలు గుప్పిస్తున్న రాజకీయ నేతలు వాటిని అమలు చేసేటప్పటికి ఒక్క అడుగు వెనక్కి వేస్తున్నారు.

రచయిత
డా.లక్ష్మీకాంత్ గోవిందరావు కల్మూర్గేలి
బిలోలి జిల్లా నాందేడ్.
యూత్ ఎంప్లాయిమెంట్ కౌన్సిల్ చైర్మన్



# అధికారంలో ఉన్నోళ్లు శంకుస్థాపన చేశారు





- అధికారంలోకి రావలనుకున్నోళ్ళు మొక్కలు నాటారు
- శంకుస్థాపన రాళ్లు వెక్కిరించాయి
- మొక్కలు వట వృక్షాలుగా మారాయి
- అయినా నీటి గోస తీరలేదు
- తుంగతుర్తి, సూర్యాపేట ప్రజలు అరిగోస పడ్డారు
- సమైక్యాంధ్రలో జరిగిన మోసానికి ఎస్ ఆర్ ఎస్ పి తార్కాణం
- 6,000 క్యూసెక్కుల నీటితో 350 కిలోమీటర్ల దూరానికి నీళ్లు ఎలా చేరుతాయి
- ఉద్యమ కాలంలోనే గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్
- మెడిగడ్డ నీళ్లతోటే తుంగతుర్తి,సూర్యాపేట,కోదాడ లో కొద్దీ ప్రాంతం సస్యశ్యామలం
- ప్రాణహితతో కలిసి సజీవంగా గోదావరి ఉన్నందునే మెడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టు
- మేడిగడ్డ నుండి మిడ్ మానేరు,అటునుండి లోయర్ మానేరు మీదుగా తుంగతుర్తి, సూర్యాపేట
- ముఖ్యమంత్రి కేసీఆర్ తోటే కాళేశ్వరం జలాలు అందుకున్న తుంగతుర్తి, సూర్యాపేట రైతాంగం
- అందుకు కృతజ్ఞతతో కాళేశ్వరం జలానికి-లక్ష జన హారతి
- అంచనాలకు మించి హాజరైన జనసమూహం
- మంత్రి జగదీష్ రెడ్డి
- సూర్యాపేట జిల్లాలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు
- నీటి పారుదల దినోత్సవాన్ని కాళేశ్వరం జలానికి-లక్ష జనహారతి పేరుతో ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు చెప్పిన సూర్యాపేట జిల్లా ప్రజలు
- సూర్యాపేట నియోజకవర్గం చివ్వేంల మండల కేంద్రంలోనీ 71 డిబియం వద్ద మంత్రి జగదీష్ రెడ్డి కాళేశ్వరం జలాలకు ప్రత్యేక పూజలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూన్ 07(తీన్మార్ న్యూస్):**

అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అధికారంలోకి రావలనుకున్న అపోజిషన్ నేత మొక్కలు నాటారు అయినా సమైక్యాంధ్ర పాలనలో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ లోని కొద్దీ ప్రాంతం భూములు బీళ్లుగా మారాయి తప్ప చుక్క నీరు రాలేదని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సీమాంధ్ర పాలకుల పై విరుచుక పడ్డారు. శంకుస్థాపన రాళ్లు ఈ ప్రాంత పరైతాంగాన్ని వెక్కిరించేలా మార్చగా నాటి ప్రతిపక్ష నాయకుడు నాటిన మొక్కలు కాస్త వట వృక్షాలుగా మారాయని ఆయన దుయ్యబట్టారు. సమైక్యాంధ్రలో జరిగిన నీటి మోసానికి ఇంతకు మించిన ఉదాహరణ మరోటి ఉండదని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ శతాబ్ది వేడుకలలో బాగంగా బుధవారం సూర్యాపేట జిల్లాలో కాళేశ్వరం జలానికి-లక్ష జనహారతి పేరుతో నిర్వహించిన వినూత్న కార్యక్రమంలో ఆయన సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని చివ్వేంల మండల కేంద్రం 71 డిబియం వద్ద కాళేశ్వరం జలానికి హారతి పట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆ క్రమంలోనే సీమాంధ్ర పాలనలో జరుగుతున్న దోపిడీని కనిపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. కేవలం 6,000 క్యూసెక్కుల నీటిని 350 కిలో మీటర్ల దూరం పారించడం అసాధ్యమని ఉద్యమ కాలంలో సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గలలో పర్యటించినప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్న మాటలను మంత్రి కేసీఆర్ గుర్తు చేస్తూ ఈ ప్రాంతానికి నీరు అందాలి అంటే మెడిగడ్డ నే కరెక్ట్ అని తేల్చారని ఆయన చెప్పారు. ఈ ప్రాంతానికి గోదావరి జలాలే శరణ్యం అని భావించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణహిత తో కలిసి గోదావరి సజీవంగా ఉంటుందని మెడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి అప్పట్లోనే అంకురార్పణ చుట్టారన్నారు. అధికారంలోకి వచ్చిందే తడవుగా మెడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించిన ముఖ్యమంత్రి కేసీఆర్ మెడిగడ్డ నుండి మిడ్ మానేరు కు అటు నుండి లోయర్ మానేరు కు అక్కడి నుండి తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాలకు నీళ్లు పారించారని ఆయన తెలిపారు. దానితో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లో భూములు సస్యశ్యామలం కావడమే కాకుండా యావత్ భారతదేశంలోనే వరి దిగుబడిలో సూర్యాపేట రికార్డు సృష్టించిందన్నారు. అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞత చెప్పుకునేందుకు దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నీటిపారుదల దినోత్సవం రోజును ఈ ప్రాంత రైతాంగం కాళేశ్వరం జలానికి-లక్ష జన హారతి కార్యక్రమం నిర్వహిస్తామని ముందుకు రావడంతో అందరిని సమన్వయం పరిచి ఈ కార్యక్రమానికి రూపు నిచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి లక్ష మందితో నిర్వహించాలి అనుకుంటే ఆ సంఖ్య లక్షా 16 వేలు దాటిందని అధికారిక గణాంకాలు వెల్కడిస్తున్నాయన్నారు. కాళేశ్వరం జలాలతో మొదట లబ్ధి పొందిన తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ రైతాంగాం స్వచ్చందంగా భాగస్వామ్యం అయినందునే ఈ కార్యక్రమం విజయ వంతమైందని ఆయన సంతృప్తిని వ్యక్త పరిచారు. 7 మండలాల పరిధిలోని 126 గ్రామాలకు చెందిన రైతాంగం బోనాలు ఎత్తుకుని, బతుకమ్మ లు పేర్చి సామూహికంగా వంటా వార్పులు నిర్వహించి పండుగ వాతావరణం మధ్యన జరుపుకున్న కాళేశ్వరం జలానికి లక్ష జనహారతి వర్తమానానికి శాశ్వతంగా గుర్తుండి పోతుందని మంత్రి జగదీష్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, కలెక్టర్ వెంకట్రావు అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎస్పి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్యారంటీ పెన్షన్ స్కీం అమలు నిర్ణయం తక్షణమే ఉపసంహరించుకోవాలి



- సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్ కుమార్

**సూర్యాపేట టౌన్, జూన్ 07(తీన్మార్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిపిఎస్ ను రద్దు చేస్తూ గ గ్యారంటీ పెన్షన్ స్కీం అమలు చేస్తామని క్యాబినెట్ లో నిర్ణయం తీసుకోవడం ఏమాత్రం సముచితం కాదని గగ్యారంటీ పెన్షన్ స్కీం అమలును ను తక్షణమే ఉపసంహరించుకోవాలని పాత పెన్షన్ అమలు చేయాలని సిపిఎస్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో బుధవారం డిమాండ్ చేశారు. దాని స్థానం లో గ్యారంటీ పెన్షన్ స్కీం అని కొత్త పద్ధతి తీసుకు రావడం కంట్లో రాయిని పంటి కిందికి తీసుకురావడం లాంటిదని ఆయనఅన్నారు. ఇది ఏమాత్రం ఉద్యోగులకు సంతోషాన్ని ఇచ్చే వార్త కాదని పేర్కొన్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీం లో మాత్రమే పదవి విరమణ తర్వాత ఉద్యోగికి ఆర్థిక భద్రత ఉంటుందని చెప్పారు.

## బీర్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గ్రామ శాఖ అధ్యక్షులు ఉపేందర్



**ఆలేరు, జూన్ 07(తీన్మార్ న్యూస్):**

నియోజకవర్గంలోని యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య జన్మదిన సందర్భంగా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దసాని ఉపేందర్ గౌడ్ వారికి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఎల్ఈడి టీవీ బహుకరణ



**భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 07(తీన్మార్ న్యూస్):**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రంలో రోజువారి వచ్చే డయాలసిస్ పేషెంట్లకు డయాలసిస్ చేయించుకోనీకి మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతుంది కాబట్టి వారికి ఇబ్బంది కలగవద్దని ఆలోచనతో వారి సౌకర్యార్థం భువనగిరి మండలం తాజ్పూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ ఎల్ఈడి టీవీని డాక్టర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, డాక్టర్లు, సిబ్బంది, పేషెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలతో రైతులకు ఒరిగిందేమి లేదు

- తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్



**తుర్కపల్లి, జూన్ 07(తీన్మార్ న్యూస్):**

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో నిర్వహిస్తున్న సంబరాల వలన రాష్ట్రంలోని రైతులకు ఒరిగేది ఏమీ లేదని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ ఆరోపించారు బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో రాజకీయ లబ్ధి పొందేందుకే దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న దశాబ్ది ఉత్సవాల పేరుతో సంబరాలు చేయడం ఏంటని నిలదీశారు. రాష్ట్రంలోని రైతాంగం పండించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయకుండా రైతు సంబరాలు నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి కనీస ఇంగిత జ్ఞానం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సేవాదళ్ అధ్యక్షుడు తలారి అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు, గడ్డమీది యాదగిరి, మడిగే వెంకట స్వామి, కోట సురేష్, బండారి శ్రీనివాస్, బూక్యా రమేష్ నాయక్, తదితరులున్నారు.

## రాష్ట్ర అభివృద్ధి దేశానికి తలమానికం

- మంత్రి జగదీష్ రెడ్డి

**సూర్యాపేట టౌన్, జూన్ 07(తీన్మార్ న్యూస్):**

సీఎం కేసీఆర్ పాలనలో జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధి దేశానికే తలమానికంగా నిలుస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 21 వార్డులో రూ.25 లక్షలతో నిర్మిస్తున్న ఆరెకటిక భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మాట్లాడారు. అన్నివర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. గత పాలకుల పాలనలో కులవృత్తులు నిరాదరణకు గురయ్యాయని ప్రస్తుతం సీఎం కేసీఆర్ కులవృత్తులను, వృత్తిదారులకు ప్రోత్సహిస్తు రూ. లక్ష రుణాలు అందజేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్య నారాయణ, నాయకులు రహీం (పిల్లు),ఆరెకటిక సంఘ నాయకులు పందరినాథ్, కామేకర్ శంకర్లాల్, నాగయ్య, పజన్లాల్, రవిందర్, ఈశ్వరీ, బాలాజీ, మహేష్, గణేష్, రాజేష్, నరేష్, సాయికుమార్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# సాగునీటితో రాష్ట్రాన్ని శిష్యశ్యామలం చేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీదే

● ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



ఆలేరు, జూన్ 7 (తీన్మార్ న్యూస్) :

రాష్ట్రాన్ని సాగునీటితో సస్యశ్యామలం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం, మాదాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సాగునీటి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సాగునీటి రంగం, విద్యుత్ రంగం, త్రాగునీటి రంగాల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలిచిం దని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంలో మనం వెనకపడ్డామని 2014లో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న ఈ తొమ్మిదేండ్ల కాలంలో అనేక విజయాలు సాధించామని తెలిపారు. సాగునీటి కల్పనకోసం ప్రత్యేక నిధులు కేటాయించినట్లు, ఆయకట్టు సాధనలో వృద్ధి సాధించి సాగు విస్తీర్ణం అధికంగా పెరిగిం దన్నారు. రాష్ట్రంలో త్రాగునీటి కల్పన పంటల దిగుబడిలో వృద్ధి, భూగర్భజలాలు మట్టం పెరుగుదల సాధినట్లు తెలిపారు. ఆలేరు నియోజకవర్గ పరిధిలో తుర్కపల్లి మాండలంలోని 14 గ్రామాలు, బొమ్మలరామారం 2 గ్రామాల్లో చెరువులను కలిపి మొత్తం 163935 వేల ఏకరాలకు సాగునీరు అంధించినట్లు తెలిపారు. 530 చెరువులు పునరుద్ధరణ పనులు చేపట్టినట్టు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ఒక లక్ష అరవై ఆరు వేల ఎకరాలకు సాగునీరు అందించామని ఆమె తెలిపారు. రైతును రాజుగా మార్చలనే ఉద్దేశ్యంతో గోదావరి జలాలతో ఆలేరు ప్రాంతాన్ని సస్య శ్యామలం చేసి బంగారు తెలంగాణా రాష్ట్రమే లక్ష్యంగా ముందు కెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జెడ్పి వైస్ చైర్మన్ బిక్కు నాయక్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డీఓ నాగిరెడ్డి, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, సర్పంచ్ యాట పోషమణి, ఉప సర్పంచ్ సీత రాజు, నీటిపారుదల శాఖ ఈఇ శైలజ, డీఈ శైలేం దర్, తుర్కపల్లి ఎంపీడీఓ ఉమాదేవి, బొమ్మలరామారం ఎంపీడీఓ సరిత, తహశీల్దార్ బ్రహ్మయ్య, పద్మ సుందరి, సర్పంచ్ లు పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, ఇమ్మడి మల్లప్ప, కల్లూరి ప్రభాకర్ రెడ్డి, సురేష్ నాయక్, దుబాల శ్రీనివాస్ రెడ్డి, నాగారం మహేందర్, ఎంపీవో వెంకటేశ్వర్లు, బిఆరెస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ, బీజేపీ పార్టీలలో చర్చోపచర్చలు

హైదరాబాద్, జూన్ 7 (తీన్మార్ న్యూస్) :

తెలంగాణ రాజకీయాల్లో కనిపించని మార్పులు చోటు చేసుకుంటున్నట్లుగా పైకి జరుగుతున్న పరిణామాలు సూచనలు ఇస్తున్నాయి. చంద్రబాబు ఢిల్లీ పర్యటన తర్వాత ఏపీ కన్నా తెలంగాణలో ఎక్కువ చర్చ జరుగుతోంది. దీనికి కారణం బీజేపీతో టీడీపీ పొత్తు ఉంటుందన్న చర్చ ప్రారంభం కావడమే. ఎన్నికలకు ఇంకా ఎంతో సమయం లేకపోవడంతో అన్ని రాజకీయ పార్టీలు సన్నాహాలు పూర్తి చేసుకుంటున్నాయి. ఈ కారణంగా బీజేపీ, టీడీపీ వేర్వేరుగా తమ అంతర్గత చర్చలను ప్రారంభించడంతో.. ఈ చర్చలకు.. ఢిల్లీలో చంద్రబాబు పర్యటనకు ఏమైనా లింక్ ఉందా అన్న సందేహం రాజకీయవర్గాలకు వస్తోంది. చంద్రబాబునాయుడు ఇటీవలి కాలంలో తెలంగాణ టీడీపీపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. మొత్తం టీడీపీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ కే అప్పగించారు. ఎప్పుడైనా వారంతా?ల్లో మాత్రమే టీడీపీ కార్యాకలాపాలపై దృష్టి పెడుతున్నారు చంద్రబాబు. అయితే హఠాత్తుగా ఆయన పార్టీ ఆఫీసుకు వెళ్లారు. కాసాని జ్ఞానేశ్వర్ సహా కీలక నేతలతో మంతనాలు జరిపారు. ఇది ప్లాన్డ్ సమావేశమేనని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే చంద్రబాబు మూడు రోజుల కిందట ఢిల్లీ వెళ్లి రావడం.. ఆ తర్వాత తెలంగాణలో పొత్తులపై చర్చలు జరుగుతూండటంతో బీజేపీతో పొత్తులపై బీజేపీ హైకమాండ్ పెట్టిన ప్రతిపాదనల్ని చంద్రబాబు వారి మందు ఉంచుతారని అంటున్నారు. మరో వైపు తెలంగాణ బీజేపీ నేతలు కూడా వరుసగా అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారు. బండి సంజయ్ క్యాడర్ లోని పలు విభాగాల వారితో మాట్లాడుతున్నారు. కార్యదర్శులందరితో హైదరాబాద్‌లో సమావేశం పెట్టారు. త్వరలో సునీల్ బన్సల్ తెలంగాణ ప్రయటనకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అన్ని వర్గాల వారితోనూ విస్తృతంగా సంప్రదింపులు జరపనున్నట్లుగా చెబుతున్నారు. ఎన్నికల సన్నాహాలు అని చెబుతున్నారు కానీ.. ఇది టీడీపీతో పొత్తులపై అభిప్రాయాలు తెలుసుకోవడమేనని ఆ ఆ పార్టీ వర్గాలు ఓ అంచనాకు వస్తున్నాయి. అయితే టీడీపీతో పొత్తు ప్రశ్నే లేదని బండి సంజయ్ ఇప్పటికే ప్రకటించారు. చంద్రబాబు ఢిల్లీ వెళ్లి వచ్చిన తర్వాత తెలంగాణలో పార్టీల చర్చల వేగం పెరగడం మాత్రం.. నిజంగానే రెండు పార్టీల మధ్య ఏదో జరుగుతోందన్న అభిప్రాయం కల్పించడానికేనని అంటున్నారు. బీజేపీ క్యాడర్ బీజేపీతో పొత్తు కోసం అంత సుముఖంగా లేదని చెబుతున్నారు. అయితే హైకమాండ్ చెబితే మాత్రం వ్యతిరేకించలేరు. బీజేపీకి ఇరవై కి మించిన స్థానాల్లో అభ్యర్థులు లేరు. చేరిన వాళ్లు కూడా ఉంటారన్న గ్యారంటీ లేదు. అందుకే.. హైకమాండ్ భిన్నమైన ఆలోచనలు చేస్తోందని చెబుతున్నారు. మొత్తంగా తెలంగాణ రాజకీయాల్లో కీలకమైన మార్పులు వచ్చే కొద్ది రోజుల్లో చోటు చేసుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## కాళేశ్వర జలాలకు హారతులు

సూర్యాపేట, జూన్ 7 (తీన్మార్ న్యూస్) :

సూర్యాపేట నియోజకవర్గ వ్యాప్తంగా కన్నులపండుగగా, కాళేశ్వర జలాలకు లక్ష జన హారతి కార్యక్రమం జరిగింది. చివ్వేంల దగ్గర లక్షజన హారతి కార్యక్రమంలో మంత్రి జగదీష్ రెడ్డి రైతుల తో కలిసి, పాల్గొని, గోదారమ్మ కు చీర,సారె, పసుపు కుంకుమ సమర్పించి, హారతి ఇచ్చారు. 126 గ్రామాల పరిధిలో కాళేశ్వరం జలాలు పారుతున్న కాల్వల కట్టలపై చేరుకొని,హారతి ఇచ్చి, ముఖ్యమంత్రి కేసీఆర్ కు అన్నదాలు కృతజ్ఞత తెలిపారు. ఎక్కడికక్కడ భారీ ఏర్పాట్లు చేసిన మంత్రి జగదీష్ రెడ్డి, అన్నదాతలకు భోజనాలు, మంచి నీటి సదుపాయం కల్పించారు.

# మార్చురిలో లేచి కూర్చున్న వ్యక్తి

భువనేశ్వర్, జూన్ 7 (తీన్మార్ న్యూస్) :

మాటలకందని మహా విషాద ఘటన ఒడిశా రైలు ప్రమాదం గురి ంచి అందరికీ తెలిసిందే. అయితే ఈ ఘటనలోమొత్తం 288 మంది ప్రాణాలు కోల్పోగా.. 900 మందికిపైగా తీవ్రంగా గాయ పడ్డారు. అ యితే చనిపోయిన వారి మృతదేహాలను మార్చురీలో ఉంచారు. ఈ క్రమంలోనే మృతదేహాలను గుర్తించేందుకు వెళ్లిన ఓ అధికారికి భయానక ఘటన ఎదురైంది.మార్చురీలోంచి ఆ అధికారి బయటకు నడుచుకుంటూ వెళ్తుంటే.. సడెన్ గా ఎవరో ఆయన కాలును పట్టుకు న్నారు. దీంతో ఆ అధికారి ఫ్యూజుల అవుట్ అయ్యాయి. ప్రాణ భయ ంతో వణికిపోతూ కిందికి చూశాడు. ఎవరో అని చూసే సరికి చనిపో యాడనుకొని మార్చురీలో పడుకోబెట్టిన వ్యక్తి తన కాళ్లు పట్టుకు న్నాడు. అదే భయంతో కేకలు వేశాడు. అక్కడే ఉన్న సిబ్బంది వచ్చి చూస్తే వారంతా కూడా షాక్ అయ్యారుమృతదేహాలను ఉంచేందుకు అధికారులు ఓ పాఠశాలలో మార్చురీని ఏర్పాటు చేశారు. ఈక్ర మంలోనే రెస్క్యూ టీం సభ్యుడు అటుగా వెళ్తుంటే ఓ వ్యక్తి అతని కాలు ను పట్టుకున్నాడు. విపరీతంగా భయపడుతూనే.. అతనెవరో చూసే ప్రయత్నం చేశాడు అధికారి. ఈక్రమంలోనే అతడు 35 ఏళ్ల వయసు ఉన్న రాబిన్ నయాగా గుర్తించారు. అతను రెండు కాళ్లు కట్ అయి పోయి బతికి ఉండడాన్ని గమనించి వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కోరమండల్ ఎక్స్ ప్రెస్ ప్రమాదంలో షాకింగ్ విషయాలు వెలుగుచూస్తున్నాయి. ఈ ఘటనలో మొత్తం 288 మంది ప్రాణాలు కోల్పోగా, అందులో కనీసం 40 మంది ప్రయాణికులు కరెంట్ షాక్ తో చనిపోయారని అధికారులు చెబుతున్నారు. ఘటనా స్థలంలో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించిన సిబ్బంది.. బోగీల నుండి మృతదేహాలను వెలికితీయగా.. అయితే ఓ బోగీలో నుంచి దాదాపు 40 మృతదేహాలపై ఎలాంటి గాయాలు అయిన ఆనవాళ్లు కనిపించ ్లేదని తెలిపారు. ఇదే విషయాన్ని ప్రభుత్వ రైల్వే పోలీసులు కూడా తమ ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు.రైలు ప్రమాదం ఘటనలో చనిపో యిన వారి సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉంటుందని, కానీ కేంద్ర ప్రభు త్వం నిజాలు దాచిపెడుతోందని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కేంద్రంపై, రైల్వే శాఖ పై తీవ్ర ఆరోపణలు చేశారు. 500కు పైగా ప్రయాణికులు ప్రా ణాలు కోల్పోయి ఉంటారు, కానీ కేంద్రం నిజాలు దాచిపెడుతోందని ఆరోపించారు. మమతా మంగళవారం సైతం మీడియాతో మాట్లాడు తూ.. కేంద్రం, రైల్వే శాఖ ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉంటుం దన్నారు. అయితే కేసును సీబీఐకి అప్పగించి అసలు విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైలు దుర్ఘనటలో మొత్తం 288 మంది మృతి చెందగా.. అందులో 100 మృతదేహాలను ఇప్పటికీ గుర్తించలేకపోయారు. వాళ్లు ఎవరూ అనేది ఇప్పటికీ అధికారులు తేల్చలేదు. ఇప్పటికే 80 గంటలు గడిచిపోయాయి. ము క్కలుగా మారిన మృతదేహాలను ఎక్కువ రోజులు ఉంచలేమని ఢిల్లీ లోని ప్రీమియర్ ఎయిమ్స్ ఆస్పత్రికి చెందిన సీనియర్ వైద్యుడు ఒక ్రూ చెబుతున్నారు. ముక్కలైన మృతదేహాలను ఎక్కువ సేపు ఉంచడం కూడా అడ్వైజబుల్ కాదని చెప్పారు. ఇప్పటికే డీఎన్ఏ మ్యాచింగ్ కోసం రక్త నమూనాలను కూడా సేకరిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

# దుమ్మురేపిన ఆదిపురుష్ ట్రైలర్

హైదరాబాద్ , జూన్ 7 (తీన్మార్ న్యూస్) :

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో దర్శకుడు ఓమ్ రౌత్ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'ఆదిపురుష్'. ఈ సినిమాను రామాయణ ఇతిహాసాల ఆధారంగా తెరకెక్కించారు. చిత్రంలో ప్రభాస్ రాముడి పాత్రలో కనిపించగా సీత పాత్రలో కృతి సనన్ నటించింది. ప్రస్తుతం ప్రభాస్ ఫ్యాన్స్ తో పాటు యావత్ భారత్ ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తోన్న సినిమా 'ఆదిపురుష్'. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. దీంతో ఈ సినిమా పై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. ఇప్పుడు తాజాగా 'ఆదిపురుష్' ప్రీ రిలీజ్ ఈవెంట్ ను తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ స్టేడియంలో గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ తో పాటు ముఖ్య అతిథిగా ఆధ్యాత్మిక గురువు చినజీయర్ స్వామిజీ హాజరయ్యారు. అలాగే ఇటు సినీ ప్రముఖులతో పాటు అటు ప్రభాస్ అభిమానులతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. 'ఆదిపురుష్' సినిమా టైటిల్ అనౌన్స్ చేసిన దగ్గర నుంచే ఈ మూవీపై అంచానలు భారీగా పెరిగిపోయాయి. అభిమానులు ఎప్పుడెప్పుడు ఈ సినిమా చూద్దామా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే 'ఆదిపురుష్' నుంచి విడుదలైన ఫస్ట్ లుక్, ట్రైలర్ లు అందరి ఆకట్టుకున్నాయి. మూవీ ట్రైలర్ కు ప్రేక్షకుల దగ్గరనుంచి విశేష స్పందన వచ్చింది. అయితే ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా 'ఆదిపురుష్' మూవీ కొత్త అప్డేట్ ఉంటుందని ఎదురుచూస్తున్న అభిమానులకు సర్ప్రైజ్ గిఫ్ట్ ను అందించింది మూవీ టీమ్. 'ఆదిపురుష్' సినిమాకు సంబంధించిన ఫైనల్ ట్రైలర్ ను రిలీజ్ చేశారు మేకర్స్అందరూ ఊహించినట్టుగానే 'ఆదిపురుష్' సెకండ్ ట్రైలర్ ను విడుదల చేశారు మేకర్స్. ఇక ట్రైలర్ విషయానికొస్తే.. మూవీ నుంచి వచ్చిన ఫైనల్ ట్రైలర్ అదరగొట్టిందనే చెప్పాలి. మూవీ ట్రైలర్ లో విజువల్స్, బ్యాగ్రౌండ్ మ్యూజిక్ వేరే లెవల్ లో ఉన్నాయి. గ్రాఫిక్స్ వర్క్ఫ విషయంలో ఈసారి పూర్తి శ్రద్ధ పెట్టినట్టు కనిపిస్తోంది. ట్రైలర్ లో లంకేష్ సీతా దేవి దగ్గరకు బిచ్చగాడి రూపంలో వెళ్లి తర్వాత సీతను ఎత్తుకెళ్లిపోయిన సీన్ దగ్గర నుంచి స్టార్ట్ చేశారు. తర్వాత రాఘవుడు తన భార్యను వెతుక్కుంటూ లంక బయలుదేరడం చూపించారు. తర్వాత రాఘవుడు లంకేష్ తో ఎలా పోరాడిన సన్నివేశాలను చూపిస్తూ ట్రైలర్ ను చాలా బాగా కట్ చేశారు. ముఖ్యంగా రాఘవుడు చెప్పే డైలాగ్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. మొత్తంగా ఈసారి ప్రభాస్ అభిమానులను 'ఆదిపురుష్' మంచి విజువల్ ట్రీట్ అనే చెప్పాలి.'ఆదిపురుష్' సినిమా టైటిల్ అనౌన్స్ చేసినప్పటి నుంచీ ఈ మూవీపై భారీ అంచానలే ఉన్నాయి. సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించిన మూవీ టీమ్ సినిమా ప్రమోషన్స్ ల విషయంలోనూ అంతే శ్రద్ధ వహిస్తోంది. అందుకే ప్రీ రిలీజ్ ఈవెంట్ ను కూడా భారీ స్థాయిలోనే నిర్వహించింది. దాదాపు 2 కోట్లు ఖర్చే చేసి ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఏర్పాటు చేశారు మేకర్స్. కార్యక్రమానికి ముందు కాసేపు వర్షం కురవడంతో అభిమానులు ఆందో ళన వ్యక్తం చేశారు. కానీ తర్వాత వాతావరణం అనుకూలించడంతో ప్రోగ్రాంను అనుకున్న సమయానికే ప్రారంభించారు. స్టేడియంలో వేసిన భారీ సెట్టింగ్ లు అందర్నీ ఆకట్టుకున్నాయి. వందలాది మంది ఆర్టిస్ట్ ల లైవ్ ప్రదర్శనలు, దాదాపు 50 అడుగుల ప్రభాస్ హోలోగ్రామ్ విగ్రహం, అయోధ్య సెట్టింగ్ లు ప్రధాన ఆకర్షణలుగా నిలిచాయి. ఈ వేడుకకు ఆధ్యాత్మిక గురువు చినజీయర్ స్వామిజీ స్వయంగా హాజరై చిత్ర బృందానికి శుభాశీస్సులు అందజేశారు. ప్రభాస్ అభిమానుల కోలాహలం, జై శ్రీరామ్ నినాదాలతో స్టేడియం ప్రాంగణం అంతా సందడిగా మారింది. మెత్తంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా 'ఆదిపురుష్' ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించారు మేకర్స్. ఈ సినిమా జూన్ 16 న ప్రపంచ వ్యాప్తంగా పలు భాషలలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# టార్గెట్ తెలంగాణ మోడీ భారీ రోడ్ షో

హైదరాబాద్, జూన్ 7 (తీన్మార్ న్యూస్) :

తెలంగాణ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈ ఏడాది చివరి నాటికి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ తరుణంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణపై ఫోకస్ పెంచింది. తెలంగాణలో మరికొద్ది నెలల్లో ఎన్నికలు ఉండడం వల్ల బీజేపీ అధిష్ఠానం రాష్ట్రంపై ఫోకస్ పెట్టింది. జనాల్లో బీజేపీ ఊపు తగ్గకుండా, మరింత పెంచడానికి నిరంతరం ప్రజల్లో ప్రణాళికలు బీజేపీ వేస్తోంది. ఇప్పటికే ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజల్లోకి వెళ్లగా, తాజాగా మహా జన సంపర్క్ అభియాన్ పేరిట మరోసారి బీజేపీ జనాలను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. ఇకపై వరుసగా బీజేపీ అగ్రనేతలను తెలంగాణకు తీసుకురానున్నారు.ఇప్పటికే బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్య టనలు ఖరారు అయిన సంగతి తెలిసిందే. త్వరలోనే ప్రధాని మోదీని కూడా తెలంగాణకు ఆహ్వానించనున్నారు. మహా జన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఈ నెలలో మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజ కవర్గ పరిధిలో నిర్వహించే రోడ్ షోలో ప్రధాని మోదీ పాల్గొనను న్నారు. కర్ణాటక తరహాలోనే హైదరాబాద్ ?లో కూడా ప్రధాని మోదీ రోడ్ షో ఏర్పాట్లు చేస్తున్నట్లుగా బీజేపీ వర్గాలు తెలిపాయి. మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలో మోదీ రోడ్ షోతో పాటు సికింద్రాబాద్ లేదా హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారని చెబుతున్నారు. రెండు రోజుల్లో మోదీ పర్యటనకు సంబంధించి తేదీలు, స్థలాలు ఖరారు అయ్యే అవకాశం ఉందని సమాచారం.ఎలాగైనా అధికారంలోకి రావాలన్న ఆకాంక్షతో వ్యూహాలకు పదును పెడుతోంది. మిషన్ 90 టార్గెట్‌గా కారు స్పీడ్‌కు బ్రేకులు వేసేందుకు యాక్షన్‌ప్లాన్ రచిస్తోంది. కర్ణాటక ఫలితాల ఎఫెక్ట్ తెలంగాణపై పడకుండా.. కసరత్తు ప్రారంభించింది. ఐదు నెలలకు ముందుగానే బీజేపీ సమరశంఖాన్ని పూరించేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేసింది. వరుసగా సమావేశాలను నిర్వహి ంచడంతోపాటు.. చేరికలు.. పార్టీ విస్తరణ తదితర వ్యూహాలతో ఢిల్లీ పెద్దలు రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. ఇటీవలనే రాష్ట్ర నేతల తో భేటీ అయిన అమిత్ షా.. జేపీ నడ్డా.. పలు కీలక సూచనలు చేశారు. సమన్వయంతోనే లక్ష్యం సాధించవచ్చన్న విషయాన్ని చెప్ప డంతోపాటు..హైకమాండ్ యాక్షన్ ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్లా లని సూచించారు. అంతేకాకుండా.. ఢిల్లీ పెద్దల అండ ఎప్పుడూ ఉం టుందని హామీ సైతం ఇచ్చారు.ఈ క్రమంలోనే తెలంగాణలో బీజేపీ ని ఎలాగైనా అధికారంలో తీసుకువచ్చేందుకు ఏకంగా ప్రధాని మోడీ నే రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో పార్టీ వ్యూహాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ.. త్వరలోనే పర్యటించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల హైదరాబాద్‌లో ప్రధాని మోడీ రోడ్డు షో నిర్వహించనున్నట్లు సమాచారం. ఎన్నికల వ్యూహం లో భాగంగానే ప్రధాని మోడీ.. తెలంగాణపై ఫుల్ ఫోకస్ తో రంగం లోకి దిగనున్నట్లు కాషాయ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ప్రధాని మోడీ హైదరాబాద్ పర్యటన, రోడ్డు షోపై పీఎంఓ నుంచి అనుమతి వచ్చిన తర్వాత బిజెపి అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలుస్తోం ది.అంతకుముందు అమిత్ షా సైతం తెలంగాణలో పర్యటిం చనున్నారు. 15న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభలో హోంమం త్రి అమిత్‌షా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ నేతలతో కూడా ఆయన సమావేశం కానున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో వ్యూహాలు.. సన్నాహాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది.

## భూతగాదాలు.. నలుగురికి తీవ్ర గాయాలు

యాదాద్రి, జూన్ 7 (తీన్మార్ న్యూస్) :

యాదాద్రి జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. భూతగాదాల కారణంగా ఒకరిపై మరొకరు దాడులకు తెగబడ్డారు. ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు భూతగాదాలలో ఒకరిపై మరొకరు దాడులు చేసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. గాయాపడిన వారిని వారిని భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని హైదరాబాద్కు తరలించారు. అడ్డగుడూర్ మండలం మానాయకుంట లో భూ తగాదాలో గొడ్డల్ల తో అన్నదమ్ములు నరుకున్నారు. .నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి.



## ఎదుగుదలకు దారేదీ.... కమలంలో అంతర్మధనం

రాజమండ్రి, జూన్ 7 (తీన్మార్ న్యూస్) :

ఆంధ్రప్రదేశ్‌లో పుంజుకోవటం అంటే పక్క పార్టీలను కలుపుకోవటమా.. ఈ మాటలు ఇప్పుడు కాషాయ దళాన్ని ఇరకాటంలోకి నెడుతున్నాయి. పార్టీని బలోపేతం చేయటం అటుంచితే, మిగిలిన పార్టీలతో దోస్తి ఎంత వరకు లాభిస్తుందనేది కమలదళాన్ని గందం ్గోళానికి గురి చేస్తోంది..ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చక్రం తిప్పుతామని పదే పదే భారతీయ జనతా పార్టీ నాయకుల నుంచి ప్రకటనలు వస్తుంటాయి. అవి విన్న కిందిస్థాయి శ్రేణులు ఏదో జరిగిపోతుందని ఆశలు పెట్టుకోవడం సర్వసాధారణం. ఆ తరువాత వాటిని గురించి పట్టించుకునే నాథుడు లేకపోవటంతో ఎప్పుడూ జరిగేదే. ఇప్పుడు ఎన్నికల సమయం దగ్గరపడుతున్న వేళ మళ్లీ వ్యూహాలు చిస్తోంది అధినాయకత్వం. అయితే సొంత పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టకుండా పక్క పార్టీలకు ప్రాధాన్యత ఇవ్వటంపై గందరగోళం ఏర్పడుతోంది. ఈ వ్యవహారంపై పార్టీ నాయకత్వానికి అనేక సార్లు వివరించినా ప్రయోజనం ఉండటం లేదని రాష్ట్ర నాయకులు అంటున్నారు. కేంద్ర నాయకత్వం విధానంలోనే ముందుకు వెళ్ళటం వల్ల సొంతంగా పార్టీని ఎప్పటికి బలోపేతం చేయగలమనే ప్రశ్న గట్టిగానే వినిపిస్తోది. ఇప్పటికే భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంది కాబట్టి ఆ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో ఏదోలా లాక్కొస్తున్నారు. పార్టీకి ఉన్న కొద్దిపాటి క్యాడర్ కూడా కేంద్రంపై ఉన్న ఆశలతోనే వెంట నడుస్తోంది. చెప్పుకోదగిన నేతలంతా కేంద్ర నాయకత్వంలోని పెద్దలతో టచ్‌లో ఉంటూ తమ స్థాయికి తగ్గట్టుగా రాజకీయం నడుపుతున్నారు. అయితే సొంతంగా పార్టీ నిర్మాణం పరిస్థితి ఎంటన్నది ప్రశ్నార్థకంగా మారింది. 2019ఎన్నికల తరువాత జనసేన పార్టీ భారతీయ జనతా పార్టీతో పొత్తులోకి వచ్చింది. అయితే అదే సమయంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో కూడా బీజేపీ తెర వెనుక రాజకీయం మొదలు పెట్టింది. ఇటు జనసేనతో రాజకీయంగా టచ్‌లో ఉంటూ, అటు అధికార హోదాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని కూడ దగ్గరకు చేర్చుకుంది. పదే పదే భారతీయ జనతా పార్టీ అగ్రనాయకులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కలవటంతో రాజకీయం కూడా ఆసక్తిగా మారింది. తెలుగు దేశం పార్టీ కూడా భారతీయ జనతా పార్టీకి దగ్గరయ్యేందుకు ప్రయత్నించింది. తాజాగా తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అమిత్ షా, నడ్డా వంటి నేతలను కలవటం చర్చనీయాశంగా మారింది. బీజేపీని సొంతంగా బలోపేతం చేయటానికి పని చేయాల్సిన నాయకత్వం రాష్ట్రంలో అన్ని పార్టీలను దగ్గరకు తీసుకోవడంపై అభ్యంతరం వ్యక్తమవుతోంది. ఇలా ఉంటే రాష్ట్రంలో సొంతంగా ఎదిగేది ఎప్పుడనే ప్రశ్న ఏపీ బీజేపీ నేతల్లో మొదలవుతోంది. భారతీయ జనతా పార్టీ నాయకత్వం రాబోయే ఎన్నికల కోసం ఇప్పటి నుంచి వ్యూహాత్మకంగా వ్యవహరించాలని రాష్ట్ర లీడర్లు అంటున్నారు. భారతీయ జనతా పార్టీ పరిస్థితి అంతంత మాత్రంగా ఉంది. కన్నా వంటి సీనియర్ నేతలు పార్టీని వీడటంతో ఆ ప్రభావం చాలా మంది నాయకులపై పడింది. పార్టీ కమిటీల నియామకంలో సొము వీర్రాజును వ్యతిరేస్తూ ఓ వర్గం ఢిల్లీ వరకు వెళ్ళి ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించింది. ఈ టైంలో పార్టీలో ఊపు రావాలంటే చేరికలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందంటున్నారు రాష్ట్ర నాయకులు. ఇలా కీలక నేతలను తీసుకోవటం ద్వార ఎన్నికల నాటికి గట్టి పోటీ ఇవ్వగలమనే అభిప్రాయం స్థానిక నాయకత్వంలో వ్యక్తం అవుతోంది.

## కోడెల పార్టీ మార్పు తప్పదా...

గుంటూరు, జూన్ 7 (తీన్మార్ న్యూస్) :

కోడెల శివప్రసాదరావు బతికున్నంత వరకూ పార్టీలో ఉన్నత స్థాయిలో ఉన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ కోడెలను కాదని పదవులు పక్కకు పోయేవి కావు. ఇక గుంటూరు జిల్లాలో అయితే కోడెల చెప్పిందే వేదం. ఆయన ఊ అంటేనే చంద్రబాబు ఓకే అంటారు. లేదంటే ఎంతటి నేతనైనా పార్టీలో చేర్చుకునేది ఉండదు. పదవులు ఇచ్చేది అస్సలు ఉండదు. కోడెల శివప్రసాదరావును సాక్షాత్తూ చంద్రబాబు పల్నాడు పులిగా పిలిచే వారు. అలాంటి కోడెల శివప్రసాదరావు ఊహించని రీతిలో మరణించారు. పల్నాడులో పార్టీకి గట్టి దెబ్బ తగిలిందనే చెప్పాలి. ఆయన ఆత్మహత్యకు గల కారణాలు ఏదైనా కావచ్చు. కానీ ప్రభుత్వ వేధింపులేనంటూ అప్పట్లో చంద్రబాబుతో పాటు టీడీపీ నేతలు పదే పదే విమర్శలు సంధించేవారు. అయితే తెలుగుదేశం ఆవిర్భావం నుంచి ఉన్న కోడెల శివప్రసాదరావు కుటుంబాన్ని మాత్రం ఆయన మరణం తర్వాత పార్టీ దూరం పెడుతూ వస్తుంది. చివరకు సత్తెనపల్లి టిక్కెట్‌ను కూడా ఇవ్వనని చెప్పకనే చెప్పింది. కోడెల వారసుడిగా ఆయన కుమారుడు శివరామ్ గత కొద్ది రోజులుగా సత్తెనపల్లి నియోజకవర్గంలో పనిచేసుకుంటూ వెళుతున్నారు. 2014 ఎన్నికల్లో కోడెల శివప్రసాదరావు అక్కడి నుంచే గెలవడం, అది ఆయన సొంత గ్రామమున్న నియోజకవర్గం కావడంతో నరసరావుపేట నుంచి సత్తెనపల్లికి షిఫ్ట్ చేశారు. ఒకరకంగా అయిష్టంగానే కోడెల సత్తెనపల్లికి వచ్చారంటారు. డాక్టర్‌గా కూడా నరసరావుపేటలో మంచిపేరున్న కోడెలను కొన్ని సమీకరణాల నేపథ్యంలో 2014లో సత్తెనపల్లికి పంపారు. 2014లో గెలిచిన కోడెల శివప్రసాదరావు 2019 ఎన్నికల్లో మాత్రం ఓటమి పాలయ్యారు. అయితే వారసుల వల్ల కోడెలకు చెడ్డపేరు వచ్చిందంటారు. ప్రత్యేకంగా తమకంటూ ఒక వర్గాన్ని తయారు చేసుకుని వారికే లబ్ది చేకూర్చడం, చిన్న చిన్న పనులలో కమీషన్లకు కక్కుర్తి పడ్డారన్న ఆరోపణలు అప్పట్లో వెల్లువెత్తాయి. దీంతో కోడెల మరణం తర్వాత సత్తెనపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జి పదవిని చంద్రబాబు ఎవరికీ ఇవ్వలేదు. సత్తెనపల్లిలో పోటీ చేయడానికి కోడెల శివరాంతో పాటు రాయపాటి సాంబశివరావు కుమారుడు రంగారావు సయితం పోటీ పడ్డారు. వీరు కాకుండా మూడో గ్రూపు కూడా అక్కడ తయారు కావడంతో చంద్రబాబుకు మరింత తలనొప్పిగా తయారైంది. నాలుగేళ్లు సత్తెనపల్లి ఇన్‌ఛార్జి విషయంలో నాన్చిన చంద్రబాబు చివరకు కన్నా లక్ష్మీనారాయణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు దీంతో కోడెల కుటుంబం టీడీపీ అధినాయకత్వంపై మండిపడుతుంది. పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న తమ కుటుంబాన్ని కాదని నిన్న గాక మొన్న పార్టీలో చేరిన కన్నా లక్ష్మీనారాయణకు ఎలా ఇస్తారని శివరాం ప్రశ్నిస్తున్నారు. తమ కుటుంబానికి పార్టీ అన్యాయం చేసిందని ఆయన బహిరంగ విమర్శలకు దిగుతున్నారు. తాను స్వతంత్ర అభ్యర్థిగానైనా బరిలోకి దిగుతానని హెచ్చరికలు కూడా పంపుతున్నారు. అయితే టీడీపీ అధినాయకత్వం మాత్రం కోడెల శివరాంను నచ్చచెప్పేందుకు ప్రయత్నాలు చేస్తుంది. కన్నాకు సహకరించాలని కోరుతుంది. అయితే తమ కుటుంబాన్ని దెబ్బతీసిన పార్టీని తాము కూడా గట్టి దెబ్బ కొట్టాలని కోడెల శివరాం భావిస్తున్నట్లు సమాచారం. ఆయన తన వర్గీయులతో సమావేశమై సమాలోచనలు జరుపుతున్నారు.

## ఒక్కటే.... కోటీశ్వరుడ్ని చేసింది

**కర్నూలు, జూన్ 7 (తీన్మార్ న్యూస్) :**

తొలకరి పడిందంటే అన్నదాతలు వ్యవసాయ పనులు మొదలు పెడతారు. సాగుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చకా చకా చేస్తూ ఉంటారు. ఇది సహజంగా తరచూ మనం చూస్తూనే ఉంటాం. కానీ ఆ ప్రాంతంలో తొలకరి జల్లు పడితే ఇక ఇంట్లో ఎవరూ ఉండరు. అంటే వర్షానికి ఇళ్లు కూలిపోతాయని కాదు..అంతా పొలాల్లోకి పరుగులు తీస్తారు. అరె వ్యవసాయం పండించాలనే పట్టుదల అనుకునేరు కాదు వజ్రాల వేట కోసం. ఇంతకీ పొలాల్లో వజ్రాల వేట అంటే ఇప్పటికే ఓ ఐడియా వచ్చేసి ఉంటుంది కదూ. దేశవ్యాప్తంగా తొలకరి జల్లుకురిస్తే అన్నదాతలు పంట పండిచే పనిలో బిజీబిజీగా ఉంటే కర్నూలు జిల్లాలో మాత్రం తొలకరి తర్వాత చిన్నాపెద్దా తేడా లేకుండా జనం పొలాల బాట పడతారు. వజ్రాల వేట కోసం ఇంటిల్లపాది పొలాలను జల్లెడ పడతారు. కర్నూలు జిల్లాలో ఇది ప్రతీ ఏడాది జరిగే తంతే.ముఖ్యంగా వజ్రకరూర్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వజ్రాలు తరచూ దొరకుతుండటంతో ఈ ప్రాంతంలోని పొలాలను ప్రజలు జల్లెడపడతారు. అదృష్టవంతులు ఎవరైనా ఉంటే ఒక్క వజ్రంతో ఏకంగా రాత్రికి రాత్రే కోటీశ్వరులు అయిపోతారు. అలా కోటీశ్వరులు అయినవారు లేకపోలేదు సుమీ. ఇటీవలే తొలకరి జల్లు కురియడంతో కర్నూలు జిల్లా మద్దెకర మండలంలో వజ్రాల కోసం పొలాల్లో రైతులు అన్వేషణ మొదలుపెట్టారు. మండలంలోని బసినేపల్లిలో ఓ రైతుకు విలువైన వజ్రం లభించింది. ఆ వజ్రాన్ని అక్కడే అమ్మకానికి పెట్టగా.. కొనేందుకు వ్యాపారులు పోటీ పడ్డారు. చివరకు గుత్తికి చెందిన ఓ వజ్రాల వ్యాపారి ఆ వజ్రాన్ని రూ.2 కోట్లకు సొంతం చేసుకున్నాడని తెలుస్తోంది. రాయలసీమ నేలల్లో వజ్రాల గనులు ఉన్నాయన్నది ఎప్పటి నుంచో ప్రచారం. మద్దికెర ప్రాంతంలో వజ్రాల వేట తరచూ మనం వినేదే. ఆ నేలల్లో వజ్రాల వేట కోసం వేరేవేరే జిల్లాల నుంచి జనం వస్తుంటారు. విలువైన రాయిలా అనిపిస్తే చాలా పరుగున వజ్రాల వ్యాపారుల దగ్గరకు వెళ్తారు. కొనేందుకు అక్కడ వ్యాపారుల మధ్య కూడా పోటీ ఉంటుంది. అలాంటి మద్దెకర మండలంలోని బసినేపల్లిలో ఓ రైతుకు వజ్రం కళ్లబడింది. ఆ వజ్రాన్ని అక్కడే అమ్మకానికి పెట్టాడు. అక్కడే వేచి చూస్తున్న వ్యాపారికి అమ్మకానికి పెడితే.. దాన్ని రూ. 2కోట్లు పలికినట్లుగా ప్రచారం సాగుతోంది. ఆ నోట.. ఈ నోట పాకడం.. ఇప్పుడు జనమంతా పొలాల్లో వెదుకులాట ప్రారంభించారు.వర్షాలు పడ్డప్పుడు వెదికితే వజ్రాలు దొరుకుతాయని.. స్థానికులు ఏటా ఈ సమయంలో వెదుకులాడుతుంటారు. తమకు కూడా వజ్రం దొరకకపోతుందా.. తాము శ్రీమంతులం కాకపోతామా అని వెదుగుతున్నామని చెప్తున్నారు స్థానికులు.ఈ వార్త తెలిసి చుట్టుపక్కల ప్రాంతాల్లోని జనం కూడా పొలాల్లో వజ్రాల కోసం వెతుకులాట ప్రారంభించారు.

## నర్సింగ్ కాలేజీలో గలీజు పనులు

**విజయవాడ, జూన్ 7 (తీన్మార్ న్యూస్) :**

అతనో నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపల్. విద్యార్థులు విద్యతో పాటు మంచి బుద్ధులు నేర్పించి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చాల్సిన అతడే వంకర బుద్ధి చూపించాడు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఒళ్లంతా తడుముతూ వారిని వేధింపులకు గురిచేశాడని విద్యార్థులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు కళాశాల ఎదుట ధర్నాకి దిగాయి. ఎన్టీఆర్ జిల్లా అజిత్ సింగ్ నగర్ లో ని నవోదయ నర్సింగ్ కళాశాలను నిర్వహిస్తున్నారు. గత ఆరేళ్లుగా సాగుతున్న ఈ కళాశాలకు ప్రిన్సిపాల్, ఛైర్మన్ గా రవీంద్రా రెడ్డి వ్యవహరిస్తున్నారు. అయితే ఈ కాలేజీలో రాజమండ్రి, అల్లూరి సీతారామరాజ్, తెలంగాణలోని భద్రాచలం జిల్లాలకు చెందిన పలువురు విద్యార్థినులు బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం స్టాఫ్ నర్స్ కోర్సులు అభ్యసిస్తున్నారు. అయితే వేసవి కాలం కావడంతో సెలువులు ఉన్నప్పటికీ.. గిరిజన ప్రాంతాలకు చెందిన విద్యార్థులు అక్కడే హాస్టల్ లోనే ఉంటూ చుదవుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఓ విద్యార్థిని ఈ సంవత్సరం జనవరిలో కాలేజీలో జాయిన్ అయింది. అయితే కొన్ని వారాల కిందట ఆ విద్యార్థి తల్లిదండ్రులకు ఫోన్ చేసి తాను ఆ కాలేజీలో చదవనని చెప్పి.. ఇంటికి వచ్చేస్తానని వివరించింది. అయితే ఎప్పుడూ అలా చెప్పని కూతురు ఒక్కసారిగా కాలేజీ మారుతానని చెప్పడంతో.. తల్లిదండ్రులు కళాశాలకు దగ్గర్లో ఉన్న తమ బంధువులకు ఫోన్ చేసి పాపను తీసుకెళ్లాల్సిందిగా కోరారు. అయితే వెంటనే కాలీజే హాస్టల్ కు వెళ్లిన ఓ వ్యక్తికి.. విద్యార్థిని కాలేజీలో జరుగుతున్న పలు విషయాల గురించి తెలిపింది. రోజంతా ఒక్క క్లాసు కూడా చెప్పకుండా.. అర్ధరాత్రులు తరగతులు పెడుతూ వేధిస్తున్నాడని వివరించింది. ప్రిన్సిపాల్ యే ఛైర్మన్ గా ఉండడంతో తమ బాధలను ఎవరికి చెప్పుకోవాలని తెలియట్లేదని వాపోయింది. ఈ విద్యార్థినితోపాటు మరికొంత మంది కూడా ఇలాగే చెప్పడంతో.. వచ్చిన వ్యక్తి సదరు విద్యార్థిని టీసీ ఇవ్వాలని కోరారు. ఇందుకు ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డి ఒప్పుకోకపోవడంతో గొడవ జరిగింది. బయటకు వచ్చిన వ్యక్తి ప్రిన్సిపాల్ అరాచకాల గురించి విద్యార్థి సంఘాల నాయకులకు చెప్పడంతో ధర్నా ప్రారంభించారు. పీఓడబల్యూ రాష్ట్ర కార్యదర్శి పద్మ, పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రవిచంద్ర, రాజేశ్ లు బాధితులకు మద్దతుగా ఆందోళనలో పాల్గొన్నారు. రవీంద్రరెడ్డిపై పోక్సో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడే కీచక పర్వానికి తెరతీశాడు. బాలికను లైంగికంగా వేధించాడు. ఫోన్లు, మెసేజ్ లు చేస్తూ వికృతంగా ప్రవర్తించాడు. చివరికి జైలు పాలయ్యాడు. హైదరాబాద్ లో మైనర్ బాలికను వేధించిన పాఠశాల ఉపాధ్యాయుడికి పోక్సో కోర్టు మూడేళ్ల జైలు శిక్ష విధించింది. 25 ఏళ్ల యాచారం రమేష్ అనే ఉపాధ్యాయుడు 17 ఏళ్ల బాలికను వేధిస్తున్నాడు. తనను పెళ్లి చేసుకోకుంటే చచ్చిపోతానని బాలిక ఇంటికి కూడా వెళ్లి బెదిరించాడు. దీంతో బాలిక కుటుంబ సభ్యులు రమేష్ ను హెచ్చరించి వదిలేశారు. మరోసారి అలా చేస్తే పోలీసు కేసు పెడతామని బెదిరించారు. బాలిక నుండి వచ్చిన బెదిరింపుల తర్వాత యాచారం రమేష్ మరింత రెచ్చిపోయాడు. మెసేజ్ లు, కాల్స్ చేస్తూ వేధిస్తూనే వచ్చాడు. గతంలోని కాల్ రికార్డింగ్ లను ఆమె కుటుంబసభ్యులకు పంపించాడు. దీంతో వారు రమేష్ పై మీర్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## నిలిచిన విశాఖ ఎక్స్ ప్రెస్

**యాదాద్రి-భువనగిరి , జూన్ 7 (తీన్మార్ న్యూస్) :**

యాదాద్రి లో విశాఖ ఎక్స్ ప్రెస్ నిలిచిపోయింది. సిగ్నల్ వ్యవస్థలో సాంకేతిక లోపం కారణంగా.. బీబీనగర్-భువనగిరి మధ్యన నిలిచిపోయింది. భువనేశ్వర్ నుండి సికింద్రాబాద్ వెళ్తున్న విశాఖ ఎక్స్ప్రెస్ నిలిచిపోవడంతో ఆ మార్గంలో.. పలు రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగింది..

# ఏపీలో పొలిటికల్ హీట్

**విజయవాడ , జూన్ 7 (తీన్మార్ న్యూస్) :**

ఏపీలో పొలిటికల్ హీటు పెరుగుతోంది. ఎన్నికలకు పది నెలల ముందుగానే జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన ప్రచార రథానికి పని పెట్టారు. వారాహిపై ఏపీ వ్యాప్త పర్యటనకు తేదీ ఖరారు చేశారు. జూన్ పద్నాలుగో తేదీన వారాహి రోడ్డెక్కబోతోంది. తనకు కలిసి వచ్చే సామాజిక సమాకరణాలు, అవకాశాలున్నయని భావిస్తున్నందు వల్లే ఉభయ గోదావరి జిల్లాల్లోనే పవన్ కల్యాణ్ తొలి విడత పర్యటనకు దిగుతున్నారు. అన్నవరం సత్యదేవుని సన్నిధిలో పూజాధికాలు నిర్వహించిన తర్వాత తుని నుంచి వారాహిపై ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టాలని జనసేనాని తీర్మానించారు. రొటీన్ ప్రచారంలా కాకుండా ప్రజలతో మమేకమవుతూ, సాయంత్రాలు స్ట్రీట్ మీటింగుల్లో మాట్లాడుతూ.. అడపాదడపా బహిరంగ సభలను నిర్వహించేలా వారాహి యాత్రను ఖరారు చేశారు. దానికి అనుగుణంగా యాత్రకు ఇంఛార్జీలను నియమించారు. ఇంత ముందుగానే పవన్ కల్యాణ్ ప్రచారాన్ని ప్రారంభించడం వెనుక రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో విస్తృతంగా.. విడతల వారీగా పర్యటించాలన్నది ఒక కారణంగా భావిస్తుండగా.. రెండోది ఏపీలో ముందస్తు ఊహాగానాలు బలంగా వినిపించడమని తెలుస్తోంది. ఇటీవల కాలంలో ఏపీలో ముందస్తు అసెంబ్లీ ఎన్నికలు రావచ్చన్న వార్తలు ఓ మోస్తరుగానే వస్తున్నాయి. జగన్ మదిలో ముందస్తు యోచన వుందని, దాని ప్రకారం 2023 నవంబర్, డిసెంబర్ నెలల్లో జరిగే అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతోపాటే ఏపీకి అసెంబ్లీకి ఎన్నికలు జరిపితే తమకు అనుకూలంగా ఫలితం వచ్చే అవకాశం వుంటుందని ఆయన భావిస్తున్నారని చెప్పుకుంటున్నారు. సీనియర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంటి వారు ముందస్తు యోచన లేనే లేదని కాస్త గట్టిగానే చెబుతున్నా.. ఈ ఊహాగానాలు మాత్రం ఆగడం లేదు. ఒక వేళ సీఎం జగన్ ముందస్తు ఎన్నికలకు వెళ్ళాలని భావిస్తే దానికి అనుగుణంగా తమ పార్టీ సిద్దంగా వుండాలని భావించడం వల్లనే పవన్ కల్యాణ్ జూన్ నెలలోనే ప్రచార పర్వానికి శ్రీకారం చుడుతున్నారని కొందరు విశ్లేషిస్తున్నారు. కొంత కాలంగా పవన్ కల్యాణ్ ఏపీలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్న అంశాన్ని పదే పదే చెబుతున్నారు. దానికి అనుగుణంగా జనసేన, టీడీపీ, బీజేపీలు కలిసి అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొంటే వైసీపీని ఇంటికి పంపవచ్చన్నది జనసేనాని వ్యూహమని తెలిసిపోతూనే వుంది. తాను బలిపశువు కాబోనంటూనే సీట్ల సర్దుబాటుపై నిక్కచ్చిగా బలాబలాలను పరిగణనలోకి తీసుకోవాలన్న అభిమతాన్ని వ్యక్తం చేస్తున్నారు. 2014 నాటి అలయెన్స్ రిపీట్ అయితే జగన్ను నిలువరించవచ్చని ఆయన భావిస్తున్నారు. అయితే 2014లో జనసేన పార్టీ.. బీజేపీ–టీడీపీ కూటమికి మద్దతు ప్రకటించి, ఎన్నికల్లో పోటీకి దూరంగా వుంది. ఆ తర్వాత 2019 నాటికి ఏపీలో రాజకీయ సమీకరణాలు మారిపోయాయి. జనసేన అటు టీడీపీకి, ఇటు బీజేపీకి దూరం జరిగి, వామపక్షాలతో కలిసి అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొని చతికిలా పడింది. జనసేనాని పవన్ కల్యాణ్ రెండు నియోజకవర్గాలలో పోటీ చేసినా ఒక్కచోట గెలువలేకపోయారు. మొత్తమ్మీద ఒకే ఒక ఎమ్మెల్యేను జనసేన గెలిపించుకోగలిగింది. ఆ గెలిచిన రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ కూడా జనసేనలో ఎంతో కాలం వుండలేదు. అధికార పార్టీలో దాదాపు చేరిపోయారు. ఇలా ఒక్క ఎమ్మెల్యే కూడా లేని జనసేన పార్టీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కుంభస్థలాన్ని కొట్టే భారీ లక్ష్యాన్ని పెట్టుకున్నారు. అయితే ప్రస్తుతం కనబరుస్తున్న దూకుడు పవన్ కల్యాణ్‌లో సీట్ల సర్దుబాటు నాటికి వుంటుందా లేదా అన్న ఆసక్తి రేపుతోంది. సీట్ల బేరసారాల్లో చాణక్యనీతిని ప్రదర్శించే చంద్రబాబుతో సమాలోచనలంటే ఆషామాషీ కాదు. 2014 ఎన్నికల్లో మోదీ చరిష్మాను చూపడం ద్వారా 35 సీట్లు పొందాలని భావించిన బీజేపీని చంద్రబాబు కేవలం 16 సీట్లకు పరిమితం చేశారు. గెలిచిన తర్వాత నాలుగు మంత్రి పదవులు ఆశిస్తే కేవలం రెండిచ్చి ఇక చాలని కమలనాథులకు చెప్పేశారు చంద్రబాబు. అలాంటిది ప్రస్తుత అసెంబ్లీలో ఒక్కరంటే ఒక్క ఎమ్మెల్యే లేని జనసేనకు చంద్రబాబు ఎన్ని సీట్లు కేటాయిస్తారనేది ఆసక్తి రేపే అంశమే.అకస్మాత్తుగా ఢిల్లీ వెళ్ళి.. చాన్నాళ్ళుగా కలవలేకపోయిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో చంద్రబాబు సమాలోచనలు జరిపారు. ఈ పరిణామం రాజకీయ పక్షాలకు ఒకింత షాకిచ్చిందేనని చెప్పాలి. గత నెలలో పవన్ కల్యాణ్ ఢిల్లీ వెళ్ళి, బీజేపీ నేతలతో భేటీ అయ్యారు. చంద్రబాబుతో కలిసి మూడు పార్టీలు మూకుమ్మడిగా ఎన్నికలకు వెళ్ళాల్సిన అవసరాన్ని ఆయన కమలం పార్టీ అధినాయకత్వానికి విడమరిచి చెప్పినట్లున్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబుతో భేటీకి బీజేపీ అగ్రనేతలు సిద్దపడినట్లు తెలుస్తోంది. చంద్రబాబు, అమిత్ షా, నడ్డాల భేటీ సారాంశంపై ప్రస్తుతం ఇరు పార్టీలు గుంభనంగానే వ్యవహరిస్తున్నప్పటికీ పార్టీ శ్రేణులతో తాను జరిపిన టెలికాన్ఫరెన్సులో చంద్రబాబు క్లూ ఇచ్చేశారు. ఏపీలో మూడు పార్టీల కూటమికి అడుగులు పడుతున్నాయని సంకేతాల్నిచ్చారు. అయితే, బీజేపీ అధినాయకత్వానికి చంద్రబాబు తెలంగాణ, ఏపీలలో పొత్తు ప్రతిపాదన చేస్తే.. తెలంగాణ బీజేపీ నేతలు మాత్రం టీడీపీతో ఎలాంటి పొత్తు ఉండబోదని చెబుతున్నారు. తెలంగాణలో ఎలా వున్నా ఏపీలో పొత్తు కోసమే ఎక్కువగా జనసేన, టీడీపీ తాపత్రయపడుతున్నట్లు తెలుస్తోంది. అదేసమయంలో తెలంగాణలోను ఈసారి పోటీకి దిగబోతున్నామని పలు సందర్భాలలో టీడీపీ, జనసేన నేతలు ప్రకటించారు. సో.. ఏపీ మాదిరిగానే తెలంగాణలోను మూడు పార్టీలు కలిసే అవకాశాలు లేకపోలేదు. కర్నాటక ప్రయోగం విఫలం కావడంతో తెలంగాణలో అప్రమత్తంగా వుండాలని బీజేపీ అధినాయకత్వం భావిస్తూ వుండవచ్చు. ఎంత కాదన్నా తెలంగాణలో టీడీపీకి 15 నుంచి 18 సీట్లలో ఇప్పటికీ ఓటుబ్యాంకు వుంది. ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ సిటీలోని కొన్ని నియోజకవర్గాలలో టీడీపీ అభిమానులున్నారు. అదేసమయంలో పవన్ కల్యాణ్ అభిమానులు తెలంగాణలో కోట్ల సంఖ్యలో వున్నారు. వీరిని కలుపుకుని పోవాలని బీజేపీ అధినాయకత్వం భావిస్తే టీడీపీ, జనసేనతో తెలంగాణలోను పొత్తు పొడిచే అవకాశాలున్నాయి. ఈ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవడం వల్లనే ఏపీలో ప్రచార పర్వాన్ని వీలైనంత త్వరగా ప్రారంభించాలని జనసేనాని నిర్ణయించి వుండవచ్చు. విడతల వారీగా తన వారాహి పయనాన్ని నిర్వహిస్తూనే పొత్తుల చర్చల్లో పాల్గొనేందుకు వెసులుబాటు కల్పించుకోవాలన్నది పవన్ కల్యాణ్ ఆలోచన కావచ్చని తెలుస్తోంది.

# తెలంగాణలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

**హైదరాబాద్ , జూన్ 7 (తీన్మార్ న్యూస్) :**

కర్నాటక ఎన్నికల తర్వాత తెలంగాణ రాజకీయాల్లో వేగంగా మార్పులు మొదలయ్యాయి. తెలంగాణపై రెండు ప్రధాన జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ ఫోకస్ పెంచాయి. కర్నాటక ఫలితాలనే తెలంగాణలోనే రిపీట్ చేస్తామని కాంగ్రెస్ నేతలు ఢంకా బజాయించి చెబుతున్నారు. రాహుల్ గాంధీ అయితే ఏకంగా అమెరికా పర్యటనలో హూంకారమే చేశారు. తెలంగాణ నుంచి బీజేపీని ఊడ్చి పారేస్తామని ఆయన భీషణ ప్రకటన చేశారు. తద్వారా తెలంగాణ కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు రాహుల్ గాంధీ. మరోవైపు కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరపరాజయం పొందిన బీజేపీ కూడా తెలంగాణపై ఫోకస్ పెంచేసింది. ఇందులో భాగంగా బీజేపీ అగ్రనేతలు రాష్ట్రానికి రానున్నారు. ఈ నేపథ్యంలోనే మూడు భారీ బహిరంగ సభలకు బీజేపీ ప్లాన్ చేసింది. మోదీ తొమ్మిదేళ్ల పాలనలో భాగంగా ప్రజల్లోకి వెళ్తుంది. అయితే అసలు టార్గెట్ మాత్రం తెలంగాణలో పార్టీ బలోపేతం కోసమేనని తెలుస్తోంది. జూన్ 15న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఖమ్మంకు రానున్నారు. 25వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లాకు రానున్న జేపీ నడ్డా.. అక్కడ నిర్వహించే బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఇక ప్రధాని నరేంద్ర మోదీతో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తోంది రాష్ట్ర పార్టీ నాయకత్వం. అయితే, మోదీతో హైదరాబాద్ నగరంలో సుదీర్ఘ రోడ్ షో నిర్వహించే విషయం ఫైనల్ దశలో వుందని సమాచారం. పీఎంఓ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత తెలంగాణ బీజేపీ నాయకత్వం మోదీ రోడ్ షోపై ప్రకటన చేస్తారని తెలుస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపించడంతో బీజేపీ అగ్రనేతలు తెలంగాణలో ఎన్నికల శంఖారావాన్ని పూరించేందుకు సిద్ధమవుతున్నారు. ఇందుకు కాషాయ దళం ఢిల్లీ పెద్దలు రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు నిర్వహించాలని నిర్ణయించారు. ఒక్క జూన్ నెలలోనే ముగ్గురు అగ్రనేతలు తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నారు. ప్రధాని మోదీతో పాటు బీజేపీ అగ్రనేతలు అమిత్ షా, జేపీ నడ్డా తెలంగాణ పర్యటనకు రానున్నారని పార్టీ ముఖ్యనేతలు చెబుతున్నారు. ఒక్కో సభకు ఒక్కో అగ్రనేత ముఖ్యఅతిథిగా పాల్గొనేలా మూడు భారీ బహిరంగసభల నిర్వహణకు తెలంగాణ బీజేపీ ప్లాన్ చేసింది. ఈ బహిరంగ సభ ద్వారా రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాబోతోందన్న సంకేతాలను ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లేలా వ్యూహం రచించింది భారతీయ జనతా పార్టీ.కర్నాటకలో ప్రతికూల ఎన్నికల ఫలితాల ప్రభావం నుంచి బయటపడేందుకు ముగ్గురు అగ్రనేతలను జూన్ నెలలోనే తెలంగాణ పర్యటనలకు తీసుకురావాలని బీజేపీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. పైకి 9 ఏళ్ల మోదీ పాలన పూర్తయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా మహా జనసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగానే తెలంగాణలో మూడు లేదా నాలుగు బహిరంగ సభలను నిర్వహిస్తున్నామని చెబుతున్నారు. వాస్తవానికి మాత్రం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పార్టీని, కేడర్లను ఎన్నికలకు సమాయాత్తం చేయడంలో భాగంగానే ఈ సభలు నిర్వహిస్తున్నట్లు బీజేపీ ముఖ్య నేతలు చెబుతున్నారు. తెలంగాణలో అధికారంలోకి రావాలని భావిస్తున్న బీజేపీ ఒకటి రెండేళ్లుగా తెలంగాణపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇదే సమయంలోనే తెలంగాణలో పొత్తుల చుట్టూ ఇప్పుడు ఆసక్తికర రాజకీయాలు జరుగుతున్నాయి. ఢిల్లీలో అమిత్‌షా- చంద్రబాబు భేటీ జరిగింది. దీంతో పాత స్నేహం చిగురిస్తుందా అనే ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. ఈ భేటీ తర్వాత చంద్రబాబు మీడియాతో మాట్లాడలేదు. బీజేపీ వైపు నుంచి కూడా ఎలాంటి ప్రకటన లేదు. పొత్తులు ఉండొచ్చంటూ ఊహాగానాలే తప్ప దాన్ని బలపరిచేలా రెండు వైపుల నుంచి ఎలాంటి ప్రకటనలు లేవనే చెప్పాలి. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావాలనే పట్టుదలతో ఉన్న కాంగ్రెస్.. కేసీఆర్ వ్యతిరేకశక్తుల పునరేకీరణ ప్రయత్నాలు చేస్తోంది. అయితే, టీడీపీతో పొత్తు కేవలం ఊహాగానమేనని బండి సంజయ్ కుమార్ ఆఫ్ ది రికార్డు చెప్పారు. బీజేపీ అధికార ప్రతినిధి ప్రకాశ్ రెడ్డి సైతం టీవీ9 బిగ్ డిబేట్‌లో పాల్గొని ఇదే విషయాన్ని కుండబద్దలు కొట్టారు. తెలంగాణలో బీజేపీకి టీడీపీతో జతకట్టాల్సిన అవసరం లేనేలేదని ప్రకాశ్ రెడ్డి అన్నారు. అయితే, పొత్తులపై తేల్చేది రాష్ట్ర నాయకత్వం కాదన్నది అందరికీ తెలిసిన విషయమే. ఏపీలో చంద్రబాబుకు బీజేపీ ఓటుబ్యాంకు ఉపయోగపడితే.. తెలంగాణలోని ఉమ్మడి ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో ఇప్పటికీ టీడీపీకి ఎంతో కొంత ఓటుబ్యాంకు వుంది. అది తెలంగాణలో బీజేపీ వైపు మళ్ళాలన్నది ఉభయకుశలోపరి చంద్రబాబు, అమిత్ షాల ప్రతిపాదన అని తెలుస్తోంది. ఇక 2018 అసెంబ్లీ ఎన్నికలు తర్వాత తెలంగాణలో జరిగిన దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో విజయం, మునుగోడులో స్వల్ప మెజారిటీతో ఓడిపోవడం, ఇటీవలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో విజయం, జీహెచ్ఎంసీలో ఏకంగా 48 కార్పోరేటర్లను గెలుచుకున్న బీజేపీ తెలంగాణలో పాగా వేసేందుకు సిద్ధమైంది. ఒక్క కర్నాటకలో ప్రతికూల ఫలితం మినహాయిస్తే మిగతా అంశాల్లో ఆ పార్టీ రాష్ట్రంలో మంచి ఊపుమీద ఉంది. ఈ నేపథ్యంలో ఇదే జోరుతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొని సత్తా చాటాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కేసీఆర్ పాలనలో ఏ విధంగా దెబ్బతిన్నదనే అంశంపై ఆయా రంగాల వారీగా వివరించడంతో పాటు వినూత్న రూపాల్లో నిరసనలు తెలపాలని కమలదళం నిర్ణయించింది. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు దినోత్సవం నిర్వహిస్తున్న నేపథ్యంలో అందుకు భిన్నంగా కేసీఆర్ పాలనలో వ్యవసాయ రంగం ఏ విధంగా దెబ్బతిన్నది? రైతులకిచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన తీరును జనంలోకి తీసుకెళ్లేందుకు సిద్ధమైంది.ఇక కర్నాటక విజయంతో ఊపు మీదున్న కాంగ్రెస్ నేతలు తాజాగా దూకుడు పెంచారు. పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక వధేరాలతో తెలంగాణలో భారీ బహిరంగ సభలకు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ప్లాన్ చేస్తోంది. అమెరికా పర్యటనలో వున్న రాహుల్ గాంధీ ఇండియాకు చేరుకున్న వెంటనే ఆయన తెలంగాణ షెడ్యూలును ఖరారు చేస్తారని తెలుస్తోంది. నిజానికి ఆయన అమెరికాలో వున్నప్పటికీ రాహుల్ టీమ్ తెలంగాణపై ఫోకస్ కొనసాగిస్తోంది. ఓవైపు వరుస కార్యక్రమాలను ప్లాన్ చేస్తూనే ఆపరేషన్ ఆకర్షను వేగవంతం చేసింది రాహుల్ గాంధీ టీమ్. ఇందులో భాగంగా మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు గాలమేయడంలో రాహుల్ బృందం దాదాపు విజయవంతమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి వున్న సమాచారం నిజమైతే జూపల్లి, పొంగులేటి జూన్ మూడో వారంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకోబోతున్నారు. చేరికలతోపాటు రాహుల్, ప్రియాంకలిద్దరు తెలంగాణలో విస్తృతంగా పర్యటించబోతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. జూన్ 21న గానీ, 25న గానీ అయితే రాహుల్ లేదా ప్రియాంక సమక్షంలో జరపనున్న భారీ బహిరంగ సభల్లో జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. నిజానికి పొంగులేటి, జూపల్లిలను పార్టీలో చేర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీతోపాటు బీజేపీ నేతలు కూడా శతవిధాలా ప్రయత్నించారు. బీజేపీ చేరికల కమిటీ ఛైర్మన్‌గా ఉన్న ఈటల రాజేందర్ వీరిద్దరితో పలు విడతలుగా సమాలోచనలు జరిపారు. ఏకంగా ఖమ్మం వెళ్ళి కూడా గంటల తరబడి చర్చలు జరిపారు. ఆ తర్వాత శామీర్‌పేటలోని ఈటల ఫామ్ హౌజ్‌లో వీరితో బీజేపీ నేతల చివరి విడత సమాలోచనలు సుదీర్ఘంగా జరిగాయి. ఆ తర్వాత పరిణామాలు మారి?యాయి. వీరిద్దరు బీజేపీ వైపు కాకుండా కాంగ్రెస్ పార్టీ వైపు పయనిస్తున్నట్లు క్రమంగా క్లారిటీ వచ్చేసింది. ఆ తర్వాత ఓ సందర్భంలో ఈటల చేసిన కామెంట్లు సంచనలమయ్యాయి. ఈ ఇద్దరు నేతలు (పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు) తనకు రివర్స్ కౌన్సిలింగ్ ఇస్తున్నారని ఈటల వ్యాఖ్యానించడంతో వారిపై బీజేపీ ఆశలు వదులుకున్నట్లుగా తేలిపోయింది.ఇన్నాళ్లూ వాళు కాంగ్రెస్‌లోకి వెళ్లకుండా ఆపగలిగాను తప్ప వారి మనసు మార్చలేకపోయానన్నది ఈటల రాజేందర్ కామెంట్ల సారాంశం. మరోవైపు బీజేపీ నేతల కంటే కాంగ్రెస్ పార్టీ నేతలే కాస్త వ్యూహాత్మకంగా వ్యవహరించారు. దానికి కర్నాటక ఫలితం తోడవడంతో వీరిద్దరు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. పొంగులేటి, జూపల్లితో రాహుల్ గాంధీ టీమ్ రహస్యంగా సమావేశమై చర్చించింది. తెలంగాణ కాంగ్రెస్‌లోని కొందరు సీనియర్ నేతలు కూడా తమ వంతు ప్రయత్నం చేశారు. పొంగులేటి, జూపల్లి చేరడమే కాకుండా తమ అనుచరులకు కూడా టికెట్స్ ఇవ్వాలని మొదటి నుంచి డిమాండ్ చేస్తున్నారు. ఈ షరతులకు రాహుల్ గాంధీ టీమ్ నుంచి సానుకూల స్పందన వచ్చినట్టు తెలుస్తోంది. పొంగులేటి, జూపల్లి ఇద్దరికీ టికెట్స్ ఇవ్వడం తోపాటు.. వాళ్ల అనుచరులకు టికెట్ల విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నట్టు సమాచారం. ఇక జూన్ నెలలో రాహుల్, ప్రియాంక వేరువేరుగా లేదా కలిసి తెలంగాణలో పర్యటించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఖమ్మంపై అన్ని పార్టీల గురి

**ఖమ్మం, జూన్ 7 (తీన్మార్ న్యూస్) :**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు మరికొన్ని నెలల్లో జరగనున్నాయి. దీంతో అధికార పార్టీ బీఆర్ఎస్ సహా.. ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, లెఫ్ట్ పార్టీలు వ్యూహాలకు పదునుపెట్టాయి. మళ్లీ అధికారాన్ని చేజిక్కించుకోవాలని బీఆర్ఎస్.. గట్టి పోటీ ఇచ్చి ఆ పార్టీకి చెక్ పెట్టాలని కాంగ్రెస్, బీజేపీ సన్నాహాలను ప్రారంభించాయి. ఈ తరుణంలో అన్ని పార్టీలు ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లాపై ఫోకస్ పెంచడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో.. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో సత్తా చాటాలని ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో బలమైన నేతగా ఉన్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడంతో ఖమ్మం జిల్లాలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఆయన ఏ పార్టీలో చేరనప్పటికీ.. వరుస పర్యటనలు చేస్తూ రాజకీయాలను హీటెక్కిస్తుండటం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.. అదే రితీలో బీఆర్ఎస్ పార్టీ నేతలు, లెఫ్ట్ పార్టీలు సైతం ఉమ్మడి జిల్లాలో వరుస పర్యటనలు చేస్తూ సత్తా చాటేందుకు ప్రయత్నిస్తున్నారు.ఈ క్రమంలో ఓ వైపు బీఆర్ఎస్.. మరోవైపు కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం.. ఖమ్మం దృష్టి సారించగా.. అదేరీతిలో బీజేపీ సైతం ఖమ్మంపై కన్నేసింది.. దీంతో ఖమ్మం రాజకీయాలు హాట్ టాపిక్‌గా మారాయి. ఈ క్రమంలో అన్ని జాతీయపార్టీలు ఖమ్మం గుమ్మంలో సత్తా చాటేందుకు తహతహలాడుతున్నాయి.ఈ నెలలోనే కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు సైతం ఖమ్మానికి రానున్నారు. ఖమ్మంలో 15న హోంమంత్రి అమిత్‌షా సభ జరగనుంది.. 20 లేదా 25న రాహుల్ గాంధీ లేదా ప్రియాంక గాంధీ ఎవరో ఒకరితో కాంగ్రెస్ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. దీనికిముందు.. ఖమ్మంలో ఈ నెల 9న బండి సంజయ్ పర్యటించనున్నారు. సర్దార్ పటేల్ స్టేడియంలో లక్ష మందితో బిజెపి భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు యోచిస్తోంది. ఈ సభకు అమిత్ షా హాజరుకానున్నారు.అంతేకాకుండా ఈ నెల 11న కొత్తగూడెంలో సీపీఐ భారీ బహిరంగ సభ నిర్వహిస్తోంది. ఈ సభకు జాతీయ నేతలు హాజరుకానున్నారు. ఇప్పటికే.. కొత్తగూడెం నుంచి పోటీ చేస్తున్నట్లు సీపీఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రకటించారు. 2009లో కొత్తగూడెం ఎమ్మెల్యేగా గెలిచిన కూనంనేని.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించడం.. అటు సీపీఎం పార్టీ సైతం పోటీకి సిద్ధమవుతుండటం రాజకీయాలను మరింత హీటెక్కిస్తోంది. అయితే.. ప్రస్తుతం సీపీఐ, సీపీఎం బీఆర్ఎస్ తో సఖ్యతగా ఉన్నాయి.. లెఫ్ట్ పార్టీలతో కలిసి ఎన్నికలకు వెళితే.. అధికార పార్టీ బీఆర్ఎస్ లెఫ్ట్ పార్టీలకు సీట్లు ఇస్తుందా..? లేదా అనేది కూడా తెలియాల్సి ఉంది. అయితే, ఇప్పటికే లెఫ్ట్ పార్టీల నాయకులు సీట్లపై సీఎం కేసీఆర్‌తో చర్చించినట్లు సమాచారం.. లెఫ్ట్ పార్టీల ప్రాబల్యం ఉన్న ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ వాటితో జోడి కట్టి అన్ని సీట్లను కైవసం చేసుకోవాలని ప్లాన్ రచించినట్లు తెలుస్తోంది.తెలంగాణ ఎన్నికలకు ముందు రాజకీయాలకు ఖమ్మం కేంద్ర బిందువుగా మారుతుండటం.. అన్ని పార్టీలు ఉమ్మడి ఖమ్మం జిల్లాపై ఫోకస్ పెంచడం.. ఇప్పుడు రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

# సొంతగడ్డపై చెలరేగిన శ్రీలంక




- **మూడో వన్డేలో విజయంతో సీరిస్ కైవసం**

కొలంబో, జూన్7(తీన్మార్ న్యూస్): వన్డే వరల్డ్ కప్ క్వాలిఫై రేసులో ఉన్న శ్రీలంక సొంత గడ్డపై చెలరేగింది. బ్యాటర్లు, బౌలర్లు విజృంభించడంతో సిరీస్ డిసైడర్ అయిన మూడో వన్డేలో భారీ విజయం సాధించింది. పర్యాటకు అఫ్గనిస్థాన్‌ను చిత్తుగా ఓడించి వన్డే సిరీస్ సొంతం చేసుకుంది. ఓపెనర్లు దిముత్ కరుణరత్నే(56 నాటౌట్), ప్రథుమ్ నిస్సంక(51) దంచి కొట్టడంతో లంక 9 వికెట్ల తేడాతో గెలిచింది.మొదట దుషమంత చమీర 4 వికెట్లతో అఫ్గనిస్థాన్ పతనాన్ని శాసించాడు. అఫ్గనిస్థాన్ 22.2 ఓవర్లకే ఆలౌటయ్యింది. ఆ తర్వాత 117 పరుగుల లక్ష్యాన్ని 16 ఓవర్లలోనే ఛేదించింది. దాంతో, 2-1తో మూడు వన్డేల సిరీస్‌ను శ్రీలంక కైవసం చేసుకుంది. తొలి వన్డేలో ఇరగదీసిన అఫ్గనిస్థాన్ బ్యాటర్లు కీలకమైన మూడో వన్డేలో తడబడ్డారు. చమీర ధాటికి టాపార్డర్ ఆటగాళ్లు చేతులెత్తేశారు. ఆ తర్వాత మిస్టరీ స్పిన్నర్ వనిందు హసరంగ 3 వికెట్లతో లోయర్ ఆర్డర్‌ను కూల్చాడు. మాజీ కెప్టెన్ నబీ(23), ఓపెనర్ ఇబ్రహీం జర్దాన్(22) టాప్ స్కోరర్లుగా నిలిచారు. లహిరు కుమార రెండు, థీక్షణ ఒక వికెట్ పడగొట్టడంతో అఫ్గనిస్థాన్ 22.2 ఓవర్లకే ఆలౌటయ్యింది. స్వల్ప లక్ష్య ఛేదనలో శ్రీలంక ఓపెనర్లు దిముత్ కరుణరత్నే(56 నాటౌట్), ప్రథుమ్ నిస్సంక(51)ధాటిగా ఆడారు. నిస్సంక ఔటయ్యాక కుశాల్ మెండిస్(11 నాటౌట్)తో కరుణరత్నే కలిసి లాంఛనం పూర్తి చేశాడు.




## ఆసక్తికరంగా ఐసీసీ ప్రపంచ టెస్టు

- **25 ఓవర్లకు ఆస్ట్రేలియా స్కోర్.. 80/3.**

లండన్,జూన్7(తీన్మార్ న్యూస్) :




ఐసీసీ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆసక్తికరంగా సాగుతోంది. రెండు జట్లు నువ్వా నేనా అన్నట్టుగా తలపడుతున్నాయి. తొలిరోజు, భోజన విరామానికి ఆస్ట్రేలియా 2 వికెట్ల నష్టానికి 73 పరుగులు చేసింది. మార్నస్ లబుషేన్ (26 బ్యాటింగ్; 61 బంతుల్లో 3ఫీ4) నిలకడగా ఆడుతున్నాడు. మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్ (2 బ్యాటింగ్) అతడికి తోడుగా ఉన్నాడు. మహ్మద్ సిరాజ్, శార్దూల్ ఠాకూర్ చెరో వికెట్ తీశారు. ఆకాశంలో మబ్బులు ఉండటం.. వాతావరణం చల్లగా ఉండటం.. వికెట్‌పై పచ్చిక ఉండటంతో టీమ్ఇండియా టాస్ గెలవగానే బౌలింగ్ ఎంచుకుంది. కండీషన్స్‌ను బాగానే ఉపయోగించుకుంది. జట్టు స్కోరు 2 వద్దే ఆసీస్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా (0)ను మహ్మద్ సిరాజ్ ఔట్ చేశాడు. వుబుల్ సీమ్‌తో వచ్చిన బంతి ఖవాజా బ్యాటు అంచుకు తగిలి వికెట్ కీపర్ భరత్ చేతుల్లో పడింది. ఈ సిచ్యువేషన్లో డేవిడ్ వార్నర్ (43; 60 బంతుల్లో 8ఫీ4), మార్నస్ లబుషేన్ క్రీజులో నిలబడ్డారు. రెండో వికెట్‌కు 108 బంతుల్లో 69 పరుగుల భాగస్వామ్యం అందించారు. వీరిద్దరూ చక్కని బంతుల్ని గౌరవిస్తూనే దొరికిన వాటిని బౌండరీకి తరలించారు. మహ్మద్ షమి, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్ చక్కని లెంగ్తుల్లో బంతులు వేశారు. దాంతో వీరి బౌలింగ్‌ను వార్నర్, లబుషేన్ జాగ్రత్తగా ఆడారు. అయితే ఉమేశ్ యాదవ్ బౌలింగ్‌ను మాత్రం అటాక్ చేశారు. ముఖ్యంగా వార్నర్ చక్కని షాట్లతో చెలరేగాడు. వరుస బౌండరీలు బాదారు. ఈ జోడీని విడదీయడానికి పేసర్లు కాస్త కష్టపడాల్సి వచ్చింది. చివరికి శార్దూల్ ఠాకూర్ వేసిన 21.4వ బంతికి వార్నర్ ఔటయ్యాడు. డౌన్ ది లెగ్ భుజాల ఎత్తులో వచ్చిన బంతిని పుల్ చేయబోయిన అతడు కీపర్ భరత్‌కు చిక్కాడు. గ్లోవ్స్ తాకి లెగ్‌సైడ్ వెళ్తున్న బంతికి కీపర్ డైవ్ చేసి అద్భుతంగా ఒడిసిపట్టాడు. మరికాసేపటికే లంచ్ బ్రేక్ అనౌన్స్ చేశారు. లంచ్ తర్వాత రెండో ఓవర్లోనే ఆస్ట్రేలియాకు పెద్ద షాక్. క్రీజులో కుదురుకున్నమార్నస్ లబుషేన్(26)ను షమీ బౌల్డ్ చేశాడు. షమీ వేసిన తొలి బంతిని డిఫెండ్ చేయాలనుకున్నాడు. కానీ, బంతి మిస్ అయి ఆఫ్ స్టంప్‌ను తాకింది. దాంతో, 76 రన్స్ వద్ద ఆసీస్ మూడో వికెట్ కోల్పోయింది. ట్రావిస్ హెడ్(4), స్టీవ్ స్మిత్(4) క్రీజులో ఉన్నారు. 25 ఓవర్లకు ఆస్ట్రేలియా స్కోర్.. 80/3.

## టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న టీమిండియా

లండన్,జూన్7(తీన్మార్ న్యూస్) : లండన్‌లోని ఓవల్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతోన్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. జట్టులో టీమిండియా నలుగురు పేసర్లకు చోటు కలిపించింది. అశ్విన్ స్థానంలో శార్దూల్ ఠాకూర్ తుది జట్టులోకి వచ్చాడు. వికెట్ కీపర్ భరత్, రహానే తుదిజట్టులో చోటు దక్కించుకున్నారు. అటు ఆసీస్ కూడా నలుగురు పేసర్లతో బరిలోకి దిగుతుంది. గ్రీన్, కమిన్స్, స్టార్క్, బోలండ్ తుది జట్టులో ఉన్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా నాథన్ లియోన్‌ను ఆసీస్ బరిలోకి దించింది.




తుది జట్లు..

ఆస్ట్రేలియా: ఉస్మాన్ ఖ్వాజా, డేవిడ్ వార్నర్, మార్నస్ లబూషేన్, స్టీవ్ స్మిత్, ట్రవిస్ హెడ్, కెమరూన్ గ్రీన్, అలెక్స్ క్యారీ (వికెట్‌కీపర్), పాట్ కమిన్స్, నాథన్ లియోన్, స్కాట్ బోలండ్, మిచెల్ స్టార్క్

టీమిండియా: రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, చతేశ్వర్ పుజారా, విరాట్ కోహ్లి, అజింక్య రహానే, కేఎస్ భరత్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ షమీ, ఉమేశ్ యాదవ్, మహ్మద్ సిరాజ్

## పసిడి పతకం కొట్టేసిన మేఘున

హైదరాబాద్,జూన్7(తీన్మార్ న్యూస్) : ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ షూటింగ్ వరల్డ్‌కప్‌లో తెలంగాణ యువ షూటర్ సదుల మేఘన బృందం పసిడి పతకం కొల్లగొట్టింది. మంగళవారం జర్మనీలోని సుహ్ల్‌లో జరిగిన ఈ పోటీల్లో మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగంలో మేఘన, ఖత్రి పాయల్, సిమ్రన్‌ప్రీత్ కౌర్ బృందం 1719 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. పురుషుల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో అమన్‌ప్రీత్ స్వర్ణం నెగ్గాడు. సురభికి స్వర్ణం: జాతీయ రైఫిల్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ అమ్మాయి రాపోలు సురభి భరద్వాజ్ పసిడి పతకం కైవసం చేసుకుంది. మంగళవారం తిరువనంతపురంలో జరిగిన ఈ పోటీల్లోని మహిళల 50 మీటర్ల 3పీ ఈవెంట్స్ ÷నైల్‌లో సురభి 458 పాయింట్లు సాధించి అగ్రస్థానాన్ని దక్కించుకుంది.




PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM